ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జులై 31, 2005

సినీకబుర్లు

అలనాటిపాట

హైపర్ మార్కెట్స్

ఇదేం ఇల్లురా బాబు

ఇంటి సంగతులు

వాస్కోడిగామాకు

దారిచూపిన భారతీయుడు

టర్నింగ్ పాయింట్

31.7.2005 నుంచి 6.8.2005 వరకు

హ్యాపీ బర్త్‌డే

కె. కాంక్షిత(మిది)
1సం॥, 31.7.2004
రమాదేవి-గోవర్ధనాచారి
దేవరపల్లి-మ॥నగర్

వంశీ
7సం॥, 31.7.1998
నాగమణి-యాదగిరి
నర్సాపూర్-మెదక్

కె. గణేష్-భవాని
1సం॥, 31.7.2004
స్వరాజ్యం-రవి
కాజీరామారం-నల్లగొండ

ఎన్. సాయిగౌతమి
1సం॥, 2.8.2004
అన్నపూర్ణ-సైదులు
కోండ్రపోలు-నల్లగొండ

కె. సాయివినీత్
6సం॥, 31.7.1999
పార్వతి-పుల్లారావు
నరసరావుపేట-గుంటూరు

సబ
6సం॥, 4.8.1999
సాలేహా-బేగ్
హైదరాబాద్

కె.పి. సుందరయ్య
4సం॥, 2.8.2001
కోటేశ్వరి-వెంకటేశ్వరరావు
దుర్గాపురం-విజయవాడ

కె. వైష్ణవ్
ఆగష్టు-3
ప్రతిభ-ప్రవీణ్‌కుమార్
సంస్థాన్‌నారాయణపురం-నల్లగొండ

ఎం.విన్ని
ఆగష్టు-3
అనిత-రామచంద్రారెడ్డి
చౌటుప్పల్-నల్లగొండ

కార్తీక్
3సం॥, 4.8.2002
పావని-చారి
సత్తెనపల్లి-గుంటూరు

ఎ.మౌనిక
ఆగష్టు-4
సుగుణ-లక్ష్మణ్
మిర్యాలగూడ-నల్లగొండ

కె. స్పందన
అనురాధ-వెంకటేష్
సుందరయ్యకాలనీ-నెల్లూరు

వెన్నెల
1సం॥, జులై-2004
మలయశ్రీ-బాలకృష్ణ
శ్రీభ్రమరాంబికానగర్
మెదక్

సిహెచ్. గీతశ్రీ
4సం॥, 5.8.2001
మహాలక్ష్మి-శ్రీమన్నారాయణ
పాలమూరు-ప॥గో॥

సాయి వెన్నెల
7సం॥, 5.8.1998
రంగమ్మ-వెంకటేశ్వరరావు
దరిశి-ప్రకాశం

విశాలక్షి(కీర్తి)
2సం॥, జులై-2003
భాగ్యలక్ష్మి-రఘుపతి
అరుట్ల-రంగారెడ్డి

భాగ్య
4సం॥, జులై-2001
భారతి

టి. కిరణ్‌కుమార్
5సం॥, ఆగష్టు-2000
కమల-దయానంద్
దోమల్‌గూడ-హైదరాబాద్

కె. కృతి
3సం॥, 24.7.2002
గీత-తిరుమలరావు
మద్రిపాలెం-విశాఖపట్నం

టి. హిమంత్
సుజన-రాజశేఖర్
రేణిగుంట

ఎన్.మౌనిక
7సం॥, జులై-1998
సరళ-అశోక్
కవాడిగూడ-హైదరాబాద్

నేహా తసీన్
1సం॥,జులై-2004
నిఖత్‌తసీన్-నసీరుద్దీన్
కరీంనగర్

కె.బి. హర్షిద్ సాయి
1సం॥, జులై-2004
రత్నకళ్యాణి-శ్రీనివాసరావు
కాకినాడ

మానిమ(గులాబి)
మలహర్‌బీ-వల్లి
అమలాపురం

అనుష
జులై-2000
భాగ్య-పద్మరావు
దాకురు-మెదక్

ఈ వారం అతిథి

మన అతిథి గురించి...

పేరు	-	రావూరి భరద్వాజ
పుట్టిన ఊరు	-	కృష్ణా జిల్లా పరిటాల
తేది	-	1927 జులై 5న
విద్య	-	7వ తరగతి వరకు అక్షరజ్ఞానం ఆకలి, అజ్ఞానం, అవమానాల నుంచి అనుభవజ్ఞానం.
ఏం చేశారంటే	-	జమీన్ రైతు పత్రికలో, ఆకాశవాణిలో పని చేశారు. ఇప్పటికీ అనేక రచనలు చేస్తున్న ప్రముఖులు
నచ్చిన వ్యక్తి	-	చెప్పింది ఆచరించే వ్యక్తి
నచ్చని అంశం	-	స్వార్థం

కబుర్లు కాదు... కార్యాచరణ కావాలి!

ఈ పత్రిక పేజీపైకొచ్చి అతిథిగా మాట్లాడుతుంటే... 1943-45ల నాటి నా జీవితం గుర్తొస్తోంది. మా నాన్నగారు సామ్యవాద సిద్ధాంతాల కార్యాచరణలో ఉండేవారు. దానితో నేను కూడా నాటి ప్రజాశక్తి పేపర్లు పంచేవాణ్ని. నెలకు 20, 30 రూపాయలు జీతం వచ్చేది. ఆనాటి మనుషులు, వారి ఆచరణ గుర్తుకొస్తే, నేటి మనుషులు కేవలం మాటలు చెప్పేవారే అనిపిస్తోంది. చెప్పిన మాటల్ని వీరు ఏకోశానా ఆచరించడంలేదు. మా నాన్నగారి నాటి ఉద్యమాల్లో పనిచేసే రోజుల్లో కొందరు నాయకులను, వారి ఆచరణను చూశాను. వారి స్వంత ఆస్తులు కరిగిపోతున్నా అనుకున్న లక్ష్యంకోసం, బయటికి చెప్పిన ఆశయాలకోసం కట్టుబడి ఉండేవారు. చెప్పేదొకటీ చేసేదొకటీలాగా ఉండేవారు కాదు. మ నాన్నగారు కూడా ఆస్తులు, దాదాపు ఇరవై ఎకరాలు అమ్ముకోవాల్సివచ్చినా ఆయన నమ్మిన ఆశయాలను వదిలిపెట్టలేదు. ఈరోజు అలాంటివారేరీ...?!

రాజకీయాలతోనూ, దేశసేవతోనూ కించిత్తు సంబంధం మా లేనివాళ్లు రాజకీయనాయకులౌతుంటే మన విలువలు ఏమైపోతున్నట్లు?! ఏ మద్యపాన నిషేధం కోసం మా నాన్నగారి లాంటివాళ్లు పోట్లాడారో... నేడు ఆ సారా వ్యాపారంకోసం రాజకీయనాయకులు కోట్లాదిరూపాయలు ఖర్చు చేస్తుంటే ఏమంటాం?!

స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా తమనితాము అమ్ముకుంటున్న కొందరు మహిళల దుస్థితిని చూసి ఏమనుకోవాలో తెలియడం లేదు. మామూలు వారికో గూడు లేదు, నీడలేదు. సామాన్యుల ఆకలికి అన్నం లేదు. కోటానుకోట్ల మంది ప్రజల్లో లక్షలాదిమంది పేవ్‌మెంట్లమీదా, చెట్ల కిందా, అచ్చంగా వీధుల్లో బతుకుతున్నారంటే స్వాతంత్ర్యం ఎవరికొచ్చిందా అనిపిస్తుంది. గద్దెనెక్కేవాళ్ల మాటలు కోటలు దాటుతాయి. చేతలు చేతివేలు కొసను కూడా దాటవు. ఆశయాలు అంబరాన్ని అంటుతాయి-ఆచరణ అధోలోకాలకు పడిపోతుంది.

ఇలాంటి లోకంలో జనులకు తిండిలేదు. బట్టలేదు. న్యాయం అందదు. అలాంటి చోట విలువలకు చోటెక్కడిది చెప్పండి. అందుకని కేవలం కబుర్లు చెబితే కాదు. కార్యాచరణ కావాలి.

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
క్యాంపస్ చాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 8
మాధవి

ఇల్లు శుభ్రం - ఒళ్ళు పదిలం
ఆరోగ్యం... 17

ఇంకా,,,

మనసా తెలుసా
ఓయే ఓయ్...ఓయే 3

ఎవడి గోల వాడిదే...
కథ ... 18

పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
అవీ... ఇవీ 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

అతనికి అవార్డు, అమెకు....?!

ప్రభుత్వం పనిచేసే చోటే నివాసం ఉంటే బాగుంటుందని తలచింది. అయినా ఎవరు స్థానికంగా ఉండాలి, ఉండకూడదు అని నిర్ణయించవలసింది ప్రభుత్వమే. అత్యవసరమైన వైద్య, రెవెన్యూ రంగాలకు సంబంధించిన వారు స్థానికంగా ఉంటే బాగుంటుంది. విద్యావ్యవస్థలో అట్టడుగున ఉన్న టీచర్లు మండల కేంద్రంలో లేదా అక్కడికి 10 కిలోమీటర్లు దూరంలో ఉంటే సరిపోతుంది. లేకపోతే సుశీలకు పట్టిన గతి ఎందరికో! పల్లెల్లో నివాసాలు సరిగా ఉండవు. అంతేకాక స్థానబలం కలిగిన నాయకులు వీరిని ఆటబొమ్మలుగా వాడుకుంటారు. చేయని నేరానికి శిక్ష అనుభవించవలసిందేనా? అనే ప్రశ్న సుశీల ఒక్కటే కాదు ఎందరో ఉద్యోగినులు అడగుతున్నదే.

పెందోట సుప్రియ, మెదక్

వానొచ్చే...వానొచ్చే



స్నేహ సంచికలో ప్రచురించిన "వానొచ్చే...వానొచ్చే...గొడుగు కోటు టోపీ రెడీ రెడీ..." శీర్షిక చాలా బాగుంది. చరిత్రలో గొడుగుకున్న ప్రాముఖ్యత తెలుసుకున్నాం. ఉద్యోగులకు రెయిన్ కోట్లు,రెయిన్ సూట్లు ఎంత అవసరమో చాలా వివరించారు. నేపాలీ రెయిన్ కోట్ల గురించి ఇచ్చిన సమాచారం బాగుంది.

కె. కేశవాచారి, కడప

టపా

బనగానపల్లిలో టర్నింగ్

శాంతిరాముడు గారి 'జైత్రయాత్ర' మమ్మల్ని ఆసక్తిగా చదివించగలిగింది. ఏదైనా తనదాకా వస్తే తెలియదు. పట్టుదల పరోపకారం గల శాంతిరాముడు ఫాక్షనిజంనుండి విద్యాకల్పవృక్షాన్ని స్థాపించే వరకూ తన ప్రస్థానం సాగించిన విధం నిజంగా ఆదర్శమే. పబ్లిక్ స్కూల్ నుండి ఇంజనీరింగ్ స్థాయి వరకూ కళాశాలను స్థాపించి కర్నూలు విద్యాకేంద్రంగా మార్చిన భగీరథులు శాంతిరాముడు.

వెంకటేశ్వర్లు, మెదక్

వాస్తవానికి దగ్గరగా

"స్నేహ" సంచికలో ప్రచురించిన "ఆయనకు అవార్డు ఆమెకు" కథ చాలా బాగుంది. పరోక్షంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఎంత అనాలోచితమైనవో ఎత్తి చూపుతోంది. చాలా సింపుల్‌గా ఉండి సూపర్బ్‌గా ఉంది. వాస్తవానికి దగ్గరగా ఉంది. ఇటువంటి కథలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాం.

కె. జగ్గారావు, ప్రకాశం జిల్లా

న్యాయసలహాలు

ప్రతివారం ప్రచురిస్తున్న న్యాయసలహాలు పాఠకులకెంతో ఉపయోగకరంగా ఉంటోంది. హ్యాపీబర్త్‌డే చిన్నారుల ఫోటోలు అందంగా ఆకర్షణీయంగా ముద్రిస్తున్నారు.

బి.రాజేశ్వర్, పొంకల్



చాలా బాగున్నాయి

మూడోతేది ఆదివారం అనుబంధంలో ఆరోగ్యం శీర్షిక చాలాబాగుంది. పాఠకులను బాగా ఆకట్టుకుంటుంది. ఇంతిసంగతుల్లో భార్యాభర్తల సంభాషణ బాగుంది. లలిత సుశ్మీ చెత్త గురించి కలకనడం బాగుంది. బాలల కథలు న్యాయసలహాలు బాగున్నాయి. కథ చాలా బాగుంది. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేది బాగా వర్ణించారు.

ఎం. లలిత,శ్రీకాకుళం జిల్లా

తమాషాగా ఉంది

పప్పెట్ ఇంటర్వ్యూ చదివినంతసేపు హాయిగా నవ్వుకునేలా ఉంది. చాలా తమాషాగా ఉంది. దీనిలోని కథలు ఎంతో హాయిగా, సరదాగా ఉన్నాయి.

ముల్లా ఇస్మాయిల్, కర్నూల్
జె. శ్రావణి, పాల్వంచ

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్

కౌన్సిలింగ్ సైకాలజిస్ట్

పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

ఓయే ఓయ్...ఓయే

"మా అమ్మాయి మరీ రాక్షసిలా తయారయ్యింది. పెరుగు, స్వీట్లు చూస్తేనే వాంతి చేసుకోనేదా ? ఇపుడు అన్ని తినేస్తోంది. నిద్రపోతుంది. చదువా చట్టుబండలా ? దీన్ని ఎవ్వరూ బాగుచెయ్యలేరు. " అంటోంది ఒక తల్లి.

యుక్త వయసు రాగానే క్రమంగా పిల్లల అలవాట్లల్లో చాలా మార్పులొస్తాయి. బద్ధకంగా కన్పిస్తారు .పిల్లలు క్రమశిక్షణ కోల్పోయి పాడయిపోతున్నారేమోనని తల్లి దండ్రులు ఆందోళన పడతారు. ఆ వయసు పిల్లల్లో అంతా ఓయే(ఓవరాక్షన్)గానే కనబడుతుంది.

అతి నిద్ర: ఆడపిల్లలో ఎదుగుదల ప్రారంభమయిన తరువాత,హార్మోన్లు చక్కగాపనిచేయటానికి, శరీరం ఎక్కువసేపు నిద్రావస్థలో వుండాలి . అందుచేతనే ఈ వయసు ఆడపిల్లలు కాస్త ఎక్కువనిద్ర పోతారు. ఉదయంపూట త్వరగా లేవటానికి బద్ధకిస్తారు. ఇక ఆదివారాలు,స్కూలుకు సెలవులువచ్చినపుడైతే చెప్పనక్కర్లేదు. తల్లి, చెవి ముందు శంఖం వూదినా లేవరు. అంతే కాదు. మధ్యాహ్నం పూట తిండి తినగానే. మూలనున్న ముసలమ్మలా, కాస్త కునుకుపడితే గానీ మామూలు మనిషిని కాలేను అంటూ, మంచం మీద కెక్కి ఒత్తిగిలి పడుకుంటారు. " దీనికి రాను రాను బద్ధకం ఎక్కువైపోయింది " అనే తల్లి ఈసడింపులు తప్పవు. కానీ తల్లులు ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆడపిల్లలు ఇలా మొద్దు మొహాల్లా మొద్దు నిద్ర పోతున్నారంటే అందుకు కారణం శారీరకంగా వారిలో ఏర్పడే మార్పులే. నిద్ర పోతున్నపుడే హార్మోన్లు, చాలా బాగా పనిచేస్తాయి. అందుచేత మీ పిల్లలు సక్రమంగా ఎదగాలంటే, వారికి తగిన తిండి పెట్టడంతోబాటూ, కాస్త ఎక్కువసేపు నిద్రపోనివ్వాలి. స్టడీఅవర్స్, పరీక్షలంటూ ప్రాణాలను తోడెయ్యకూడదు.

అతి ఆకలి : స్పష్టంగా కన్పించే మరొక అంశం ఆకలి. కొంతమంది తల్లులు, తమ పిల్లలు,ఎక్కువ తిండితినటం చూసి, రకరకాల ఆహార పదార్థాలపట్ల మక్కువ పెంచుకోవడం చూసి లోలోపల ఆనందిస్తారు. "మరీఇంత తిండా? రాక్షసిలా తింటోంది" అంటూ కొంతమంది తెగ ఆందోళన పడి పోతూంటారు. ఇలా ఆహార పదార్థాల మీద మక్కువ పెంచుకోవాటానికి,ఒకప్పుడు వాటి పేరు చెబితేనే డోక్కోవటానికి శాస్త్రీయకారణం ఒకటుంది. పసితనంలో,ఆహార పదార్థాలలోని కొన్ని సహజ విషపదార్థాల(వీటిని ఆంగ్లంలో టాక్సిన్లు అంటారు)ను తటస్థపరిచే ప్రక్రియ శరీరంలోని అన్నవాహికకు వుండదు. అందువల్ల అవి అప్పట్లో వెగటు కల్గిస్తాయి. ముఖ్యంగా ఈస్టు ద్వారా తోడుకునే పెరుగే అంటే ఎక్కువగా పిల్లలు అసహ్యించుకుంటూ వుంటారు. కొంతమంది పిల్లలయితే10,11,12సం॥లు వచ్చే దాకా"పెరుగు"జోలికే పోరు. ఒక్క పెరుగు విషయంలోనే కాదు,దొండ కాయలు,మామిడిపండు, స్వీట్స్ వగైరా పలు ఆహారపదార్థాల విషయంలో జరుగుతుంది.

అందం మీద మోజు : తిండి నిద్రలతో బాటూ పిల్లలు తమ తల్లి దండ్రులను కలవరపెట్టే పలు అలవాట్లను, ప్రదర్శిస్తారు. ఎక్కువ సేపు స్నానం చేయడం, అద్దం ముందు గంటల తరబడి నిలబడి మురిసిపోతూండటం చేస్తుంటారు. చదువు మీద ఆసక్తి తగ్గుముఖం పడుతుంది. లేటుగా లేవటం వీలైతే స్కూలుకు ఎగనామం పెట్టేయడం చేస్తూంటారు. ఆడ పిల్లలైతే తమ అందం పట్ల మరింత ఆసక్తి చూపెడతారు. రంగు రంగు దుస్తులను ఎంచుకుంటారు. ఇతర అమ్మాయిలను చూసి కొత్త కొత్త ఫ్యాషన్‌లను నేర్చుకుంటారు. ఎప్పుడూ ఫాన్సీ కొట్లకు దారి తీస్తూంటారు. ఇతరులతో సమానంగా అన్నీ కొనుక్కో లేక పోయినా, అందుకు పెద్దలు సహకరించక పోయినా తీవ్రంగా నొచ్చుకుంటారు.తమ మనసుకు నచ్చిందే వారికి ఎక్కువగా కన్పిస్తుంది. ఇది అంతకు ముందు పిల్లల్లో మచ్చుకైనా కనిపించని ఒక కొత్త అలవాటు.



జట్లు కట్టడం :క్రమంగా వీరికి స్నేహాలు పెరుగుతాయి. తమ ఈడు ఆడపిల్లలతో జట్టుకట్టడం మొదలు పెడతారు. బర్త్ డే పార్టీలకు వెళ్ళడం, ఇంట్లో టీవీ వి సి ఆర్‌లు ఉన్నప్పటికీ బయట సినిమాలకు ఫ్రెండ్స్‌తో కలిసి వెళ్ళడం చేస్తుంటారు. ఫ్రెండ్స్ మాటకు ఎక్కువ విలువ ఇస్తారు. వారితోనే తమ మనో భావాలను పంచుకుంటారు. తల్లిదండ్రుల మాటకు ఎదురు చెప్పాలనే ధృక్పథం ప్రత్యేకంగా లేకపోయినా వారి మాటకు కట్టుబడి వుండాలనే ధోరణి తక్కువగా వుంటుంది. దాంతో తల్లిదండ్రులు తమ పిల్లలు తమ మాటలను లక్ష్య పెట్టడంలేదనే భావనకు లోనవుతారు.

నొచ్చుకోవడం ఎక్కువ కన్పిస్తుంది : టీనేజి పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలు తమకు తెలియని విషయానికి అది తెలియకుండా పోయినందుకు ఎక్కువగా వర్రీ అవుతుంటారని పరిశీలకులు అంటున్నారు. ఎవరైనా ఏదైనా విషయాన్ని తమకు నచ్చ చెప్పినా, తప్పు చేశావంటూ మందలించినా వారికి రోషం పొడుచుకువస్తుంది. అయితే ఈ రోషం తిట్టిన వారి మీదేనంటూ చాలామంది పొరబడుతుంటారు. కానీ వారి రోషం తమ పైననే. తమకు ఒకరితో చెప్పించుకోవల్సిన పరిస్థితి వచ్చిందేనని వారు ఎక్కువగా బాధ పడుతుంటారు.

టర్నింగ్ పాయింట్

వకుళాభరణం రామకృష్ణ



ఐరోపా ఖండ చరిత్రలో 15, 16 శతాబ్దాలు ఉజ్వల యుగంగా ప్రసిద్ధికెక్కాయి. సాంస్కృతిక పునరుజ్జీవనం మొదలైంది అప్పుడే. మధ్యయుగాల మతాధిక్యత క్షీణించి, మానవమేధస్సుకు, స్వతంత్ర ఆలోచనలకూ నాంది పలికింది అప్పుడే. సృష్టిలో మకుటదారి మానవుడేనన్న మానవతావాదం చివుళ్ళు తొడిగింది అప్పుడే. పునరుజ్జీవనంలో భాగంగా, ఎన్నో శాస్త్ర పరిశోధనలూ జరి గాయి. వీటిలో ముఖ్యమైంది నావికాదిక్సూచి.

వాస్కోడిగామాకు దారిచూపిన భారతీయుడు



దీని సాయంతో సముద్రయానం సులభ తరంగావడమే కాదు... ఏ దిక్కులో పయనిస్తున్నామో, నడి సముద్రంలో వున్న నావికులకు, స్పష్టంగా తెలిసినందువల్ల, నౌకాయానం సురక్షితంగా సాగింది. దిక్సూచి కని పెట్టాక, భౌగోళిక ఆవిష్కరణలు జరిగాయి. నావికాదిక్సూచి కనుగొనడం ఓ మలుపు. ఆ యుగంలోనే మొదటి సారిగా భారతదేశానికి సముద్ర మార్గం కనుగొనబడింది. వాస్కోడిగామా ఈ వ్యాన్ని కనుగొనడంలో కృతకృత్యుడైన వైనం ఆసక్తి గొలుపుతుంది. ఐరోపా ఖండంలో సముద్రయానాన్ని ప్రోత్సహించిన దేశాలు, పోర్చుగల్, స్పెయిన్. మాజిలాన్, కొలంబస్ ఈ దేశాల రాజులచే ప్రోత్సహింపబడిన వాళ్ళే. పోర్చుగల్ రాజు మాన్యువల్ వాస్కోడిగామాకు అన్ని సౌకర్యాలు అమర్చి, భారతదేశానికి సముద్రమార్గం కనుగొనాలని పురమాయించాడు. అంతేకాక, అప్పట్లో క్రైస్తవమతం ప్రాచుర్యంలో వున్న క్రైసవ బోధక రాజు ఐతిహ్యం గూడా యిందుకు తోడ్పడింది. ప్రజల నోళ్ళలో ఎన్ని శతాబ్దాలుగానో నానుతున్న వైభవోపేతమైన ఈ రాజు పేరు ప్రెస్టర్ జాన్. సకల భోగభాగ్యాలతో ఆ రాజ్యం తులతూగూతూ ఉంది. అక్కడ శాంతి సౌభాగ్యాలు వెల్లి విరుస్తున్నాయని కాథలిక్ మతస్తుల నమ్మకం ఈ రాజ్యాన్ని కూడా కనుగొనాలని వాస్కోడిగామా ఉవ్విళ్ళూరాడు.

పోర్చుగల్ రాజధాని లిస్బన్ నుండి జులై 8, 1497లో మందీమార్బలంతో బయలుదేరాడు. అంతకు ముందే బార్త్‌లో మియో డియాజ్ అనే నావికుడు ఆఫ్రికా ఖండ అగ్రాన్ని చేరి, దానికి గుడ్ హోప్ అనే పేరు పెట్టాడు. కానీ అది దాటి ముందుకు పోలేకపోయాడు. ఇప్పుడు వాస్కోడిగామా అక్కడికి సులభంగానే చేరాడు. కాని అప్పటికే అతడి తోటి నావికులు అలసిపోయి, విసుగు చెంది ముందుకు సాగడానికి సిద్ధంగా లేరు. గామా యుక్తిపరుడే కాక శక్తిపరుడు కూడా. అనుచర నావికులను భయపెట్టి, బతిమిలాడి, ఒక్కోసారి బెదిరించి, ఎలాగయితేనేం ప్రయాణాన్ని కొనసాగించాడు. నెమ్మదిగా 1497 నవంబర్‌కు ఆఫ్రికా అగ్రాన్ని చుట్టి, మొజాంబిక్‌కు చేరాడు. అక్కడి నుండి ముందుకు ఉత్తర దిశలో పయనిస్తే, ప్రసిద్ధమైన రేవు పట్టణాలున్నాయనీ సుగంధద్రావ్యాలు, మంచి ముత్యాలు, రూబుళ్ళు దొరుకుతాయనీ, వాణిజ్యం లాభసాటిగా చేసుకోవచ్చనీ, మొజాంబిక్ వాసులు చెప్పారు. సాహసించి ముందుకు సాగాడు. క్రైస్తవ మతబోధక రాజు ప్రెస్టర్ జాన్ రాజ్యం కూడా కనుక్కోవచ్చునన్న ఆశ యెలాగూ వుండనే వుంది. ఈ విషయం అతడి అనుచరులనూ సంతోషపరిచింది. ఆఫ్రికా తీరంలోని 'మొంబాసా' చేరాడు. అంతటితో ఆగకుండా, యింకా ఉత్తర దిక్కుగా ప్రయాణం చేసి, మాలింది అనే చిన్న రాజ్యాన్ని చేరుకున్నాడు. 'మాలింది' సుల్తాన్ స్వాగతించి, వాస్కోడిగామాను సత్కరించాడు. గామా ఆనందించాడు. చరిత్ర మలుపు తిరిగింది యిక్కడే. 'మాలింది'లో అక్కడున్న భారతీయ వరక్తులను వాస్కోడిగామా కలుసుకున్నాడు. కొన్ని తరాలుగా వాళ్ళక్కడ జీవిస్తున్నారు. 'మాలింది' నుండి భారతదేశ పశ్చిమ తీరానికి రాకపోకలు, వర్తక వాణిజ్యాలున్నాయి. వాస్కోడిగామాను అదృష్టం వరించింది. ఒక గుజరాతీ నావికుడి సహాయంతో గామా అరేబియా సముద్రాన్ని క్షేమంగా దాటాడు. మలబార్ తీరాన్ని చేరుకొని, కాలికట్‌కు సమీపంలో మే 28, 1498 నాడు లంగర్ దించాడు. పశ్చిమ దేశాల నుండి (ఐరోపా ఖండ) భారతదేశానికి ఇది కొత్త సముద్ర మార్గం. దీన్ని కనుగొన్న ఘనత వాస్కోడిగామాకే దక్కింది. దీంతో ఐరోపాలో దేశాల వారి రాక ఆరంభమైంది. పోర్చుగీసువారు, డచ్చివారు, ఫ్రెంచి దేశస్థులు ఆఖరుగా ఆంగ్లేయులు రావడం, వలస ఆధిపత్యానికి భారత దేశం గురికావడం మనకు తెలుసు. పశ్చిమ రాజ్యాల దోపిడీకే గాక, వారితో సంబంధ బాంధవ్యాలకు నాందీ పలికింది వాస్కోడిగామాయే. భారత భూమిపై గామా కాలూనినచోట, యిప్పటికీ ఒక శిలాశాసనం యిలా వుంది. **"వాస్కోడిగామా లాండెడ్ హియర్ కప్పాడవు ఇన్ ది యియర్ 1498"** ♣

సలహాలు

మాకు దారేది

+ మాది వ్యవసాయ సాగు భూమి. మెట్ట, పిత్రార్జితము, మా పొలం దస్తావేజులలో ఫలానా వారి పొలంలో గుండా రోడ్డుకు, మనుషులు, బండ్లు వెళ్లడానికి 4 గజముల దారి హక్కు అని స్పష్టముగా రాశారు. మేము గత 20 సంవత్సరాల నుండి ఆ దారి మీదుగానే రోడ్డుకు వెలుతున్నాం. ఇప్పుడు ఆ పొలము చాలా మంది చేతులు మారినది. ప్రస్తుతము కొనుగోలు దారు మా దస్తావేజులలో మీకు దారి ఉన్నట్లు వ్రాసి లేదు. మీకు దారి లేదు అంటున్నారు. మేము ఏమి చేయాలో తెలియచేయగలరు.

అనారోగ్యరీత్యా ఋణభారం అధిక మనటంలో ఇందులో కొంత భూమిని అమ్మదలచితిని. పొలం అందరికి ఒకే దస్తావేజు ఉంటుంది. కదా! ఇప్పుడు కొంత భూమి అమ్మేటప్పుడు అమ్మకందారుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి వివరముగా తెలియజేయగలరు. అమ్మేటప్పుడు సంతకము చేయవచ్చా లేక వేలిముద్ర వేయమంటారా?

జె. అక్కమ్మ,
కృష్ణాజిల్లా.

మీ దస్తావేజుల్లో 4 గజాలదారి హక్కుతో ఉన్నట్లైతే దానిని మీరు కోర్టుద్వారా స్థిరపరచుకోవచ్చును. అమ్మకం దస్తావేజులో మీరు మీ భూమిని ఎంత మేరకు అమ్మదలచారో తెలుపవలెను. షెడ్యూల్‌లో, బేండరీలు సరిగా చూపవలెను. సగభాగం రిజిష్టేషన్ చేయాలనుకుంటే ఆఫీసువారిని సంప్రదించండి. అమ్మకం దస్తావేజులో సంతకం, వేలుముద్రలు చేయవలసి ఉంటుంది.



జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

ఎలాంటి ఇబ్బందులు రావు

+ నాదొక విచిత్ర సమస్య. నేను ఇంటర్ బై.పి.సి చేసి డిగ్రీ ఎం.పీ.సి. చేసినాను. అలా ఇంటర్‌లో మ్యాథ్స్ బ్యాక్ గ్రౌండ్ లేకుండా డిగ్రీ ఎం.పి.సి చేయడం యు.జి.సి ఎంతవరకు నిజం? మా కాలేజి ప్రిన్సిపాల్ తెలియక నాకు యం.పి.సి. సీటు ఇచ్చారని మా ఫ్రెండ్స్ అంటున్నారు. బై.పి.సి చేసి యం.పి.సి. చేయవచ్చా? చేయకూడదా? నేను ప్రస్తుతం బి.ఇడి. కంప్లీట్ చేశాను. నాకు జీవితంపైన చాలా భయంగా ఉన్నది. జీవితంలో ఏదైనా ఇబ్బందులొస్తే వానికి పరిష్కారం ఏమిటి? నేను కాలేజీ ప్రిన్సిపాల్, యూనివర్సిటి మీద కోర్టును ఆశ్రయించవచ్చా. సలహా ఇవ్వగలరు.

టి. సత్యనారాయణ,
చిత్తూరుజిల్లా.

14.జ॥ మీరు ఇంటర్‌లో బైపిసి చేసిన, డిగ్రీలో ఎంపిసి చేసినా యుజిసి నియమాల్లో ఎలాంటి అభ్యంతరమూ లేదు. ఇంటర్, డిగ్రీలలో తీసుకున్న గ్రూపు పీజీలో మార్చుకోవచ్చు. దీని వల్ల భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రావు.





ఇంటి సంగతులు

ఇదేం ఇల్లురా బాబూ

పి జ్యోతి

గృహమేకదా... స్వర్గసీమ" ఇది ఎప్పటి మాటో అయినా ఎప్పటికీ పనికొచ్చే మాట. ఈ రోజుల్లో ఉదయం లేచింది మొదలు ఉరుకులూ పరుగులతో ఎవరి పనుల్లో వారు మునిగిపోయి ఏ సాయంకాలానికో, రాత్రికో అలసటతో ఇంటికొస్తారు. రాగానే సరాసరి స్వర్గంలోకొచ్చినట్లు కాకపోయినా ఓ మంచి అనుభూతి పొందగలగాలి. ప్రతి ఇల్లూ అలా ఉండాలంటే, విశాలమైన గదులతోనూ, హంగులతోనూ గొప్పగానే ఉండక్కర్లేదు. చిన్నదే అయినా చూడముచ్చటగానూ, పొందికగానూ ఉండాలి. అవసరమయిన సామాన్లు, కావలసిన వస్తువులు వేటి స్థానాల్లో అవి చక్కగా అమర్చుకుంటేనే అది సాధ్యమౌతుంది. కొన్ని ఇళ్లు ఎంతో పెద్దవిగా ఉంటాయి. కానీ ఏం లాభం. ఎక్కడి వస్తువులక్కడే ఉండి అస్తవ్యస్తంగా ఉంటాయి. వాటిని చూడగానే 'బాబోయ్! ఇదేం ఇల్లురా బాబూ' అని అనిపిస్తుంది. దీనికి కారణం ఇంట్లోని ఏ ఒక్కరిదో కాదు. ఇంటిల్లిపాదిదీ.

"ఇంటిని చూసి ఇల్లాలిని చూడాలి' అనేది పాత సామెత. ఎందుకంటే నాటి రోజులలో ఆడవాళ్లు పూర్తిగా ఇంటి పట్టునే ఉండి, అస్తమానం చాకిరీ చేస్తుండటం వల్ల ఆ సామెత సరిపోయింది. కానీ ఇప్పుడలా కాదు. భార్యాభర్తలు ఇరువురూ ఉద్యోగాలు చేస్తున్నారు. అలాంటప్పుడు రోజూ ఇల్లు సర్దుకుంటూ కూర్చోవడం వీలుకాదు. కాబట్టి సెలవురోజుల్లో ఇంట్లో వున్న పిల్లా పెద్దా అందరూ కలిసి సరదాగా కబుర్లు చెప్పుకుంటూ బూజులు దులుపుకోవడం, డస్ట్ లేకుండా తుడుచుకోవడం, ర్యాకుల్లో, ఆల్మారాల్లో, సర్దిపెట్టుకోవడం చేసుకున్నామంటే... ఫినిష్!. 'ఆడుతూ, పాడుతూ పని చేస్తుంటే అలుపు సొలుపూ ఉండదోయ్' అని అందరు విన్నదే కదా. ఇలా చేస్తే ఏ ఒక్కరికీ ఇల్లు సర్దడమొక శ్రమ అనిపించదు. ముచ్చటగా మూడుగదుల ఇంట్లోనూ ఆనందంగా హాయిగా ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అయితే ముందుగా ముందుగది తీసుకుంటే...

ఫ్రంట్‌రూమ్ : ఇంట్లో అడుగుపెట్టగానే ముందు కాళ్ళకున్న చెప్పులు విడుస్తాం. అవి పెట్టుకోవడానికి ఓ చెప్పులస్టాండుంటుంది. కాకపోతే అది ఖాళీగా, శుభ్రంగా ఉంటుంది. దాని చుట్టూరా చెప్పులు అడ్డదిడ్డంగా పడుంటాయి. అవన్నీ సర్దుకోవాలంటే బోలెడంత సమయం వృథా అవుతుంది. ఇంటికెవరైనా వస్తే అపరిశుభ్రంగానూ కనబడుతుంది. కాబట్టి ఎవరికి వారు ఇంట్లోకి రాగానే చెప్పుల్ని స్టాండులోనే విడవాలి. ఆ తరువాత రూములో ఒక పక్కగా ఉండే సోఫాసెట్టు, దానికి తగిన టీపాయ్ ఉంటే బావుంటుంది. కిటికీలకు రంగురంగుల కర్టెన్స్ ఎంచుకుని వేసుకోవాలి. షోకేసుల్లో అందంగా కనిపించే బొమ్మలను అమర్చుకోవాలి. విలువైన బొమ్మలే కొనక్కర్లేదు. కొన్నవాటిని అందంగా అమర్చిన అప్పుడే వాటి అందం మరింత ఇనుమడిస్తుంది.

కిచెన్ : ఇహ కిచెన్ విషయానికొస్తే, త్వరత్వరగా వంట పనులు అయిపోవాలి. మరలా కావాలంటే అన్నీ అందుబాటులో ఉండాలి. స్టీలు డబ్బాల్లో సరుకులు సర్దుకోవడం వల్ల ఎందులో ఏం ఉన్నాయో తెలీక ఒక్కోసారి గందరగోళంలో పడిపోతాం. బయటికి కనబడే విధంగా ఉండే ప్లాస్టిక్ డబ్బాల్లో సరుకులుంచితే అందులో ఉన్నవి ఏమిటో స్పష్టంగా మనకు తెలుస్తుంది. అవి ఎన్ని రోజులు వస్తాయో తెలుస్తుంది. సరుకులు పూర్తిగా అయిపోక ముందే తెచ్చిపెట్టుకోవచ్చు.

బెడ్‌రూమ్ : ఉదయం నుండి ఎన్నో పనులతో అలసిపోయిన వారు కంటినిండా నిద్రపోవాలంటే, అధునాతన వసతులున్న బెడ్ రూం కావాలనేంలేదు. ప్రశాంత వాతావరణం, కావలసినంత వెలుతురు, గాలీ వచ్చేలా ఉన్న బెడ్ రూం అయితే సరిపోతుంది. బెడ్‌పై మన మనసుకు నచ్చే రంగు బెడ్‌షీట్స్ వాటికి తగిన పిల్లోకవర్లు వేసుకుంటే తృప్తిగా ఉంటుంది. మరి రాత్రంతా చక్కగా నిద్రపోతేనేగదా పగలు చలాకీగా పనులన్నీ చేసుకోగలం.

"పిండి కొద్దీ రొట్టె" అన్నట్లు ఎవరి శక్తి మేరకు వారు ఇళ్లు ఎంచుకోవచ్చు. డ్రాయింగ్ రూం, పిల్లలుంటే, చిల్డ్రన్స్ రూం, గెస్ట్‌రూం, ఇలా ఎన్నైనా అమర్చుకోవచ్చు. ఎవరి అభిరుచికి తగిన విధంగా వారు ఐటమ్స్ కనుక్కొని పెట్టుకోవచ్చు. ఎంత ఆర్భాటంగా ఉన్నామనేది ముఖ్యం కాదు. ఎంత ఆనందంగా ఉన్నామన్నదే ముఖ్యం. ఇలా ఇంటిని తీర్చిదిద్దుకోవాలంటే కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ శ్రమను సమంగా పంచుకోవాలి. అప్పుడే అందరం "గృహమే కదా స్వర్గసీమ" అని పాడుకోవచ్చు.

✤



నేర్చుకుందాం...రా!

అగస్త్యరాజు లక్ష్మి సూర్యకళ
✆ : 040-55889954

గత వారం మనం జరీ చీరలకు ఎలా పెయింటింగ్ చేసుకుంటే బాగుంటుందో చూశాం కదా! ఈ వారం బోర్డర్ డిజైనింగ్ గురించి తెలుసుకుందాం.

సాదా చీరలు... అదేనండి సిల్క్ చీరలు, పూసలు, ఆఫ్ పట్టు మొదలైన చీరలకు బోర్డర్‌ను, లతను వేసుకొని పెయింటింగ్ చేసుకుంటే ఎంతల్లో బాగుంటుంది. లతలోని పూలకి, ఆకులకి మనకు నచ్చిన రంగులు వేసుకొని, వాటికి సిల్వర్ గోల్డ్‌రంగు షేడ్స్ మరియు అవుట్ లైన్ వేసుకోవాలి. చూడగానే ఆకట్టుకునేలా ప్రత్యేకంగా కన్పించాలంటే కొంగున అమ్మాయి బొమ్మ వేసుకుంటే ఇక చెప్పనకక్కరలేదు. అమ్మాయి బొమ్మకు స్కిన్ కలర్ ఎలా వేయాలని ఆలోచిస్తున్నారా ? తెలుపు, ఆరంజ్ రంగులను మిశ్రమం చేస్తే మనకు కావలసిన స్కిన్ కలర్ వస్తుంది. దానితో పాటు బ్రౌన్ కలర్‌ని షేడ్ కొరకు ఉపయోగించాలి. నగలకి గోల్డ్ మరియు సిల్వర్ కలర్స్ వేసుకుంటే బాగుంటుంది. ఇక హెయిర్‌కి తెలిసిందే కదండి... నలుపు రంగున దుస్తులకు మనకు నచ్చిన రంగులు... అదేనండి చీర రంగుకు నప్పే రంగులు కొంగు వేసుకున్న బొమ్మనే చిన్నవిగా బ్లౌజ్ చేతులకి వేసుకుంటే చాలా బాగుంటుంది.

పైన ఉన్న పర్పల్ రంగు చీరకి బార్డర్ డిజైన్‌లో పింక్ కలర్ పూలకి, సిల్వర్ కలర్‌తో షేడ్ మరియు అవుట్ లైన్, ఆకులకి గ్రీన్ కలర్ మరియు గోల్డ్ కలర్‌తో అవుట్ లైన్ ఇవ్వాలి. కొంగున అమ్మాయి బొమ్మ చూశారు కదా ! ఈ విధంగా డిజైన్ చేసుకున్న చీరని నైట్ టైమ్ పార్టీలకు కట్టుకుంటే బాగుంటుంది. వచ్చే వారం మరికొన్ని సంగతులు తెలుసుకుందాం.

✽

"వాళ్లతోనా...."



దారిలో అనుకోకుండా ముగ్గురు వ్యక్తులు కలిశారు. వారు ఒక పల్లెటూళ్లో ఆ రాత్రి బస చేయాల్సి వచ్చింది. కాని ఆ ఊరి సత్రంలో ఒక రూములో రెండు మంచాలు మాత్రమే ఉన్నాయి. అందువలన ఒకరు బయట పాకలో పడుకోవాల్సి ఉంటుందని సత్రం నిర్వాహకుడు చెప్పారు.

సరే అన్నారు. నేను పాకలో పడుకుంటాను అని వారిలో సివిల్ ఇంజనీర్ ముందుకు వచ్చాడు. ఇద్దరూ సంతోషించారు. కాసేపటికి వారికి నిద్రపట్టబోతుండగా గట్టిగా తలుపు తట్టినట్లయింది. ఏమిటంటూ తెరవగానే ఇంజనీరు మాట్లాడుతూ పాకలో ఆవు ఉంది. అది గోమాత దాని పక్కన నేను పడుకోవటం నా విశ్వాసాలకు భంగం అన్నాడు. అయితే నేను వెళతానని మిగిలిన ఇద్దరిలో వ్యాపారి అన్నాడు. కొద్ది సేపటికి తిరిగి తలుపు తట్టారు. పాకలోకి వెళ్లిన వ్యాపారి వెంటనే తిరిగి వచ్చాడు. ఆవుతో సమస్య లేదు పక్కనే పంది ఉంది. దాని పక్కన ఉండటం నాకు ఇష్టం ఉండదు అన్నాడు. సరే పొద్దుపోయింది కదా అని ఆర్థికవేత్త పాకలోకి వెళ్లాడు. మిగిలిన ఇద్దరు నిద్రకు ఉపక్రమిస్తుండగా మళ్లీ తలుపు తట్టినట్లయింది. అయితే ఈ సారి వచ్చింది ఆవు, పంది.

సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

"గాలవుడు తన గురువుగారడిగిన గురుదక్షిణ సమకూర్చడానికి యయాతి కొలువు కొచ్చాడు. యుద్ధాలు, యజ్ఞయాగాదులు చేయడంతో ధనాగారం ఖాళీగా ఉందని తన కూతురైన మాధవిని దానంగా ఇచ్చేయాలనుకున్నాడు. రెండో భార్య కూడా తెలివిగా సవతి కూతుర్ని ఈ విధంగా వదిలించుకోదలిచింది...



మాధవి

(4వ భాగం)

యయాతి దేవయానితో చెప్పిన తర్వాత మరింత తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. 'కూతుర్నిలా దానమివ్వడం సరికాదు' అని భార్య అంటుందేమోనన్న రవంత సందేహమూ తీరిపోయింది. ఆవిడ కాదన్నంతలో ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోకపోయినా కొద్దిపాటి అశాంతి కలిగేది. ఇప్పుడదీ లేనందున ఆనందించాడు.

లాంఛనప్రాయంగా మంత్రి, సైన్యాధిపతి, ఇంకా ఇతర ముఖ్యాధికారులందర్నీ తక్షణమే సమావేశపరిచి విషయం తెలియజేశాడు. ఎవరికివారు 'ఇదేం ఘోరం? ముక్కు మూసుకుని తపస్సు చేసుకునే బ్రహ్మచారికి రాకుమారిని దానమివ్వడమేమిటని' బాధపడినా, యయాతి ఎంత కోపిష్టో తెలుసు కనుక నోరు మెదపలేదు. ఒకవేళ ధైర్యంచేసి తమ అభిప్రాయం చెప్పినా ఫలితం శూన్యమని వారికి బాగానే తెలుసు. అందులో నిజాన్ని గుర్తించకపోగా దుర్భాషలాడతాడు. అందుకే అందరూ లౌక్యంగా వ్యవహరించి తెలివిగా తప్పుకున్నారు.

వారందరూ వెళ్ళిపోయాక గాలవమునిని పిలిపించాడు.

"నమస్కారం మహారాజా" అని చేతులు జోడించి కూర్చున్నాడు గాలవుడు.

అతని ముఖం పీక్కుపోయిఉంది. నిన్న వచ్చినపుడు ఉన్న తేజస్సు ఇపుడు లేదు. 'గుర్రాలకోసం ఎంతో ఆశతో తనవద్దకొచ్చాడు. ఆ కోరిక తీరుతుందో లేదోనన్న సందేహంతో నిద్రపట్టుండదు' అనుకుని తల పంకించాడు యయాతి.

"ఏం ఆలోచించారు రాజా?"

"అదే చెప్పబోతున్నాను గాలవా.. యజ్ఞయాగాదులు, శత్రురాజులతో యుద్ధాల కారణంగా నా కోశాగారం ప్రస్తుతం ఖాళీగా ఉంది. అలాగని విశ్వామిత్రులవారి శిష్యుణ్ని వట్టిచేతులతో పంపడమంటే అంతకంటే కీడు మరొకటి వుండదు. కనుక నేనొక పని చేయదలచుకున్నాను. నాకొక కూతురుంది, పేరు మాధవి. నా కూతురని చెప్పడం కాదుగానీ, చాలా అందంగా వుంటుంది. బాగా చదువుకుంది కూడా. ఆమెని మీకు దానం చేస్తాను"

'అశ్వాలు లేకుంటే వాటిని మరెక్కడైనా కొనుక్కోడానికి అవసరమైన ధనసహాయం చేయాలిగానీ.. తన కూతుర్ని దానం చేస్తానంటాడేమిటి? ఆమెని తానేం చేసుకుంటాడు?' అనుకున్నాడు గాలవుడు.

అందుకు సమాధానం అన్నట్లుగా మళ్లీ రాజే "మాధవిని ఎవరైనా మహారాజుకు సమర్పించి కన్యాశుల్కంగా వారివద్ద గుర్రాలను అడగండి"

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువు గారి ఆ కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

హైదరాబాదీ హెల్మెట్

డాక్టర్: హెల్మెట్ పెట్టుకున్నా తలకు దెబ్బలు తగిలాయా ? ఇంతకీ హెల్మెట్ ఎక్కడ పెట్టారు ?

పేషెంట్: బండికి...

అన్నాడు.

గాలవుడికి నిరాశ కలిగింది. తన కూతురు సౌందర్యరాశి అని చెప్తున్నాడు. కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్లు ఎవరి పిల్ల వారికి అందంగానే వుంటుంది. నిజంగా ఆ అమ్మాయి ఎలా వుంటుందో మరి. తొందరపడి వద్దంటే ఇది కూడా లేకుండాపోతుంది. ఒకసారి చూస్తే పోలా?! చూశాక నచ్చకపోతే అప్పుడే ఏదో సాకుతో వద్దనవచ్చనుకుని ఆమెనోసారి పిలిపించమని అడిగాడు.

కొద్దినిమిషాల్లో దాసి మాధవిని వెంటబెట్టుకొచ్చింది.

అంతటి సౌందర్యం ఈ ప్రపంచంలో వుంటుందని కూడా అతడెన్నడూ ఊహించనందున ఆశ్చర్యానందాల్లో తలమునకలయ్యాడు. ఆమెని చూడగానే గురువుగారి దక్షిణ తీర్చగలనన్న ధీమా ఏర్పడింది.

– – –

"వినిపించిందా మాధవీ, గాలవముని, విశ్వామిత్రులవారి శిష్యులు. ఇతను తన గురుదక్షిణ తీర్చడంకోసమై నన్ను అర్థించివచ్చారు. అతని కోరిక తీర్చే క్రమంలో నిన్ను దానం చేశాను" అని యయాతి గంభీరంగా పలకడంతో ఆ కంచుకంఠానికి గాలవుడు ఉలిక్కిపడి తన ఆలోచనలనుండి బయటపడి ప్రస్తుతానికొచ్చాడు.

"నన్ను దానమివ్వడమేమిటి నాన్నా, నేను వస్తువునా?" అంది మాధవి గద్గదస్వరంతో.

"అంటే, నాతోనే వాదించే స్థాయికి ఎదిగావా? మాధవీ, అధిక ప్రసంగాలొద్దు.. నేను ఇచ్చిన మాట ఎన్నడూ తప్పను. నిన్ను గాలవుడికి ఇచ్చేశాను, ఇక నువ్వు అతని సొత్తు" అని యయాతి తారాస్థాయిలో చెప్పడంతో మాధవి ఒణికిపోయింది.

మాధవి వేటగాడి బాణందెబ్బ తిన్న పక్షిలా విలవిలలాడుతున్నట్లు కనిపించింది.

"నన్ను దానమివ్వడమేమిటి నాన్నా, నేను వస్తువునా?" అంది మాధవి గద్గదస్వరంతో.

"అంటే, నాతోనే వాదించే స్థాయికి ఎదిగావా? మాధవీ, అధిక ప్రసంగాలొద్దు.. నేను ఇచ్చిన మాట ఎన్నడూ తప్పను. నిన్ను గాలవుడికి ఇచ్చేశాను, ఇక నువ్వు అతని సొత్తు" అని యయాతి తారాస్థాయిలో చెప్పడంతో మాధవి ఒణికిపోయింది.

గాలవుడిని తీక్షణంగా చూడటంతో ఆ చూపులకు తట్టుకోలేక అతను యయాతివైపు తిరిగాడు. అతను స్థిరచిత్తంతో ఉన్నట్లు కనిపించినా కూతురి దుఃఖాన్ని చూసి ఎక్కడ కరిగిపోతాడో, మనసు మార్చుకుంటాడోనని కాస్త సందేహం కలిగింది. అలా జరక్కూడదనే ఉద్దేశంతో "ఈమెని నాకు అర్పించినందుకు కృతజ్ఞతలు రాజా. నేను రేపు ఉదయానే బయల్దేర్తాను, మాధవిని నాతో పంపేందుకు సిద్ధం చేయండి" అన్నాడు.

మాధవికి ప్రపంచం తలకిందులైనట్లుంది. తన స్థితి తనకే అసహ్యంగా అనిపించింది. దాన్ని వ్యక్తం చేయలేని నిస్సహాయతతో దుఃఖం పొంగుకొచ్చింది. కానీ అంత నిర్దయగా, క్రూరంగా వ్యవహరించిన తండ్రిముందు ఏడవడానికొక్కాడా మనసొప్పలేదు. శోకతప్త హృదయంతో వెనుతిరిగి ద్వారంనుండి బయటపడి మెట్లు దిగుతుంటే అక్కడే పొంచివున్న చారునేత్ర మాధవిని కావిలించుకుంది. ఇద్దరూ మౌనంగా రోదించారు. ఆ స్థితిలో తండ్రి తమను గమనించినట్లయితే తనసేగాక చారునేత్రను కూడా శిక్షించే అవకాశముందని తలపుకు రాగానే మరింత భయపడి ఆమెకి దూరంగా జరిగింది మాధవి.

– – –

ప్రొద్దున నవ్వుతూ తోటలోకి వెళ్ళినవాళ్ళు ఏడుస్తూ ఇంటికి రావడంచూసి అవ్వ కంగారుపడింది. మాధవి తల్లి పురిట్లోనే చనిపోగా అవ్వే ఆమెని అల్లారుముద్దుగా పెంచింది. చారునేత్ర విషయం వివరించగా ఆవిడకి కడుపు తరుక్కుపోయింది.

"స్వయంవరం ఏర్పాటు చేయవలసిన రాజు సన్యాసికి దానమివ్వడమేమిటి? ఇంతకంటే గంగలోకి విసిరేయడం మేలుకాదూ? అయినా ఇవాళనుకుని ఏం లాభంలే? ఈ బంగారుతల్లిని ఏరోజు కన్నతండ్రిలా చూశాడు? గోరుముద్దలు తినిపిస్తూ గుండెలపై ఆడించుకోకపోయినా కనీసం కాసేపు ప్రేమగా మాట్లాడిన సందర్భం ఉందా? పిచ్చమ్మ ఏం పాపం చేసుకుందోగానీ అటు కన్నతల్లినీ పోగొట్టుకుంది, ఇటు తండ్రిప్రేమకూ నోచుకోకపోయింది" అంటూ మాధవిని హృదయానికి హత్తుకుని ఏడ్చింది.

"ముని అనగానే ఆశీర్వదించడానికి కాబోలనుకున్నాం అవ్వా. పూలచెండు ఇస్తారనుకుంటే పామును చేతిలో పెట్టినట్లనిపించింది. మాధవి ఆ అంగోస్త్రంతో కలసి బ్రతగ్గలదా అవ్వా?" అంటూ బావురుమంది చారునేత్ర.

"రాజైపోయాడుగానీ లేకుంటే ఇదేమిటని దులిపిపారేసేదాన్ని" అంది అవ్వ మాధవి కళ్ళు తుడుస్తూ.

"అయితే అవ్వా, నన్ను కాపాడేవాళ్ళింకెవరూ లేరా?"

"ఎవరున్నారమ్మా? నీపైన ఎంత సానుభూతి వున్నా, నీ తండ్రిని ఎదిరించే ధైర్యం ఎవరికీ లేదు. రాజధిక్కారాన్ని ఆయన సహిస్తాడా, కోటగుమ్మానికి తల వేళ్ళాడదీయడూ?!

"దేవయానిపిన్నిని బ్రతిమాలితే"

"పిచ్చితల్లీ, ఆవిడగారు నీ సవతితల్లి.. నీ నీడైనా భరించలేదు, బహుశా ఆవిడే ఇలా చేయించిందని నా అనుమానం"

చివరి ఆశ కూడా పోయి మాధవి గుండె పగిలేలా ఏడ్చింది.

అవ్వ, చారునేత్ర ప్రేమగా ఆమెని ఓదార్చారు.

"మాధవీ, నేను కూడా నీతో రానా? మాటసాయానికైనా పనికొస్తాను" అంది చారునేత్ర.

"నీ మంచితనానికి జోహార్లు నేత్రా... కానీ సుఖమైన ప్రదేశానికైతే నిన్నూ రమ్మనేదాన్ని, కానీ కంటకమార్గంలో వెళ్తూ నిన్నెలా తీసికెళ్ళగలను?" అని మెల్లగా శరీరాన ఉన్న ఆభరణాలన్నీ తీసి ఒక వస్త్రంలో ఉంచి అవ్వచేతిలో పెట్టి "ఇక వీటితో నాకేం పనమ్మా?! ఈ పట్టువస్త్రాలు కూడా అక్కర్లేదు. నువ్వు కట్టుకునే నారచీరలు రెండివ్వమ్మా, అడవి ప్రయాణంలో అవే సుఖంగా వుంటాయి" అంది మాధవి.

ఆ వైరాగ్యధోరణి చూసి ఇద్దరూ నిశ్చేష్టులయ్యారు.

ఇంకా వుంది.

(యయాతి మహారాజు నిర్ణయానికి మాధవిని పెంచిన అవ్వ, పరిచారికలు ఎలా స్పందించారు ? ఊహించని ఈ పరిణామానికి రాకుమారి ఎలా సిద్ధపడింది ? యజ్ఞ...పశువులా గాలవుని వెంట బయలు దేరిన సన్నివేశం రాబోయే సంచికలో...

క్యాంపస్ ఛాట్

అబ్బా...ఎన్నాళ్లకు దొరికింది?

కె శివలీల



అందరూ ఏకాగ్రతతో పాఠం వింటున్నారు. టంగ్ మంటూ గంట మోగింది. సీరియస్‌గా పాఠం చెబుతున్న ప్రొఫెసర్ చకచకా నడుచుకుంటూ వెళ్లిపోయారు. ఆయనటు వెళ్లగానే...విద్యార్థులందరూ ఏం చేస్తారు? ఇంకేముంది హమ్మయ్య! అని గట్టిగా ఊపిరిపీల్చుకుంటారు. ఏదో పిచ్చాపాటి మాట్లాడుకుంటారు అనుకుంటున్నారు కదూ. కానీ వీరేమాత్రమూ అలా ఫీలవలేదు. మిత్రబృందాలతో రహస్యంగా చర్చించుకుంటున్నారు. 'ఏంట్రా సీరియస్ మ్యాటరా?' అని వేరే వర్గం వారు ఆరాతీస్తే 'ఏం లేదురా నిన్న చూసిన సినిమా గురించే...' అని నవ్వుతూ మాట మార్చారు. ఆ తరువాత 'అబ్బా! చాలా తలనొప్పిగా అనిపిస్తోందిరా... హాస్టల్‌కెళ్లి కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని తరువాతి క్లాసుకొస్తాను.' అని ఒకరు. 'క్లాస్ చాలా హార్డ్‌గా ఉందిరా...నేను క్యాంటీన్‌కెళ్లి రిలాక్సవుతాను' అని మరొకరు గట్టిగా అంటున్నారు. నెమ్మదిగా జారుకుంటున్నారు. ఎక్కడికంటారు? ఇంకెక్కడికి క్యాంటీను లేదంటే హాస్టలు అనుకుంటున్నారా? వీరిలో ఏ ఒక్కరూ ఈ రెండు చోట్లకీ వెళ్లలేదు. మరి వీరు వెళ్లేదెక్కడికి? లైబ్రరీకి?! అవును ఇది నిజం. వీరి ప్రవర్తన మీకంతు పట్టట్లేదుకదూ... దీనికి కారణమేంటంటే ప్రొఫెసర్ సూచించిన రిఫరెన్స్ బుక్. దీనికింత ఆందోళన చెందడం అవసరమా అనుకుంటున్నారా? అవసరమే. ఎందుకంటే లైబ్రరీలో ఉన్నది ఆ ఒక్క పుస్తకమే మరి. అందుకే ఎవరికివారు దాన్ని తామే ముందు చేజిక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు.

ఎన్నో రోజుల నుంచీ వెతుకుతున్న పుస్తకం ఇవాళ కనిపించింది. కానీ ఆ రోజు సెలవు. ఏ పుస్తకం తీసుకోవాలన్నా మరుసటిరోజు వరకూ ఎదురు చూడవలసిందే. ఈ లోగా ఎవరికంటైనా పడితే... అమ్మో...!

"ఆరోజు ఆదివారం. మా స్నేహితులంతా పిక్నిక్ వెళ్లారు. నన్నూ రమ్మన్నారు. తలనొప్పిగా ఉందని చెప్పా. వాళ్లంతా వెళ్లిపోయాక నేను లైబ్రరీకెళ్లాను. మా మేడం చెప్పిన రెఫరెన్స్ బుక్కేం దొరకలేదు. పిక్నిక్‌కు వెళ్లినా బాగుండేదనిపించింది. నిరాశగా వెనుదిరగబోయా...యధాలాపంగా ర్యాక్‌లోంచి ఒక పుస్తకం తీశా. అది...ఎన్నో రోజుల నుంచీ వెతుకుతున్న పుస్తకం ఇవాళ కనిపించింది. కానీ ఆ రోజు సెలవు. ఏ పుస్తకం తీసుకోవాలన్నా మరుసటిరోజు వరకూ ఎదురు చూడవలసిందే. ఈ లోగా ఎవరికంటైనా పడితే... అమ్మో...! దీన్నెలాగైనా కాపాడుకోవాలనుకున్నా. చటుక్కున తట్టిందో ఆలోచన. పుస్తకాన్ని షెల్ఫ్ వెనుకవైపు దాచడానికి ప్రయత్నిస్తున్నా. దాచేశా. అమ్మాయ్ ఏం చేస్తున్నావ్? అని ప్రశ్నించిందో కంఠం. ఉలిక్కిపడి అటువైపు చూశా. ఆవిడ... అసిస్టెంట్ లైబ్రేరియన్. హతాశయురాలినైపోయా. అబద్ధం చెప్పాలనిపించలేదు. 'చాలా రోజులనుంచీ వెతుకుతున్నానండీ ఈ పుస్తకం కోసం. ఈరోజే కనిపించింది. కానీ సెలవు కదా. ఇక్కడిలాగే ఉంచేస్తే ఎవరైనా తీసుకుంటారనీ...' అర్థోక్తిగా ఆగిపోయా. "చేసిన తప్పును ఎంత ధైర్యంగా ఒప్పుకున్నావ్. ఈ విషయం మీ డిపార్ట్‌మెంట్ హెడ్డుకు చెబుదామనుకున్నా. కానీ ఇప్పుడు చెప్పదలుచుకోలేదు. ఇంకోసారిలాంటి పిచ్చి పనులు చేయకు" అన్నారు. నేను నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోవడం ఆమెను విస్మయానికి గురిచేసింది. అదే నన్ను రక్షించింది. నిజానికున్న ప్రాముఖ్యత నిజంగా నాకప్పుడే తెలిసింది" అంది హిమజ.



"సమయం దొరికితే చాలు లైబ్రరీకి పరుగుతీసే వాళ్లం. మా క్లాస్‌మేట్స్‌లో కొందరైతే పుస్తకాలు వెతుక్కోవడంలో మునిగిపోయి భోజనం చేయాలన్న విషయమే మర్చిపోయేవారు. మరికొందరు రాత్రీ పగలు అన్న తేడా లేకుండా లైబ్రరీ లోనే గడిపేవారు. ఒక గ్రూపు వాళ్లకు దొరికిన పుస్తకాలు మరొకరికిచ్చే వాళ్లం కాదు. చాలా రోజులవరకూ మా దగ్గరే ఉంచేసుకునే వాళ్లం. ఎక్కువ మార్కులు రావాలనే తాపత్రయం అందరికన్నా ముందుండాలన్న కోరికే దీనికి కారణం' అని కామర్స్ విద్యార్థిని సుశీల అందుకొంది.

ఫ్రెండ్స్! మీకూ ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలనే ఉంది కదూ. మీ ఆశయం మంచిదే. కానీ ఇది ఇతరులను నష్టపరిచేట్లుండకూడదు.



సినిమా కబుర్లు

అలనాటిపాట... అనుభూతుల పంట

చింతా లక్ష్మీసుజాత

లంతో పాటే పరుగులు తీస్తున్న నేటి జీవన ప్రయాణంలో రిలాక్స్ అయ్యేందుకు అత్యధికులు ఎంచుకొనే మార్గం 'సినిమా' అని నిస్సందేహంగా చెప్పవచ్చు. మనం ఏ కార్యక్రమానికి హాజరైనా మొదట వినిపించేవి సినిమా పాటలే. మారుతున్న కాలంలో సెల్‌ఫోన్ల శకం మొదలైనప్పటి నుండి... రింగ్‌టోన్లలో, డయల్ టోన్లలో విన్పిస్తున్న సినిమా పాటలు ఎన్నో....

కొన్ని పాటలు ఎన్ని తరాలు మారినా ప్రాధాన్యత ఏమాత్రమూ తగ్గదు. అప్రయత్నంగానో, అలవోకగానో చాలామంది కూనిరాగాలు తీస్తూనే ఉంటారు.

'రోజులు మారాయి' చిత్రంలో ఏరువాక సాగారో పాట ఎంతగా హిట్టయిందో మనకందరికీ తెలిసిందే. దాదాపుగా చిత్రం పూర్తి కావస్తున్న సమయంలో నిర్మాత ప్రసాద్, దర్శకులు తాపీ చాణక్యకు హఠాత్తుగా ఓ విషయం గుర్తొచ్చింది అదేమిటంటే, అంతవరకూ వారి చిత్రాలకు పనిచేసిన వెంపటి సత్యం నృత్య దర్శకత్వంలో ఒక్క పాటనూ చిత్రీకరించలేదని. ఆ ఆలోచన స్ఫురించగానే రైతుల ఇళ్లకు ధాన్యం వచ్చిన ఆనందసన్నివేశంలో నృత్యంతో కూడిన ఒక పాట ఉంటే బావుంటుందని నిర్ణయించుకున్నారు.

అప్పటికప్పుడు కొసరాజు చేత పాట రాయించి వెంపటి సత్యం నృత్య దర్శకత్వంలో వహీదారెహమాన్‌పై చిత్రీకరించారు. మాస్టర్ వేణు సంగీత దర్శకత్వంలో జిక్కి ఆలపించిన ఈ పాట సూపర్ హిట్టయింది. ఆ రోజుల్లో ఏవీధిలోనైనా ఈ పాటే మారుమ్రోగేది.

ఇప్పటికీ ఈ పాట నిత్యనూతనంగా ఉరకటానికి ముఖ్య కారణం సాహిత్యమైతే, మరోటి సంగీతం. 'చాలు దప్పక కొంఢ్ర వేసుకో' లాంటి పల్లె పదాలతో "పల్లెటూళ్ళలో చెల్లని వాళ్ళు పాలిటిక్సుతో బతికే వాళ్ళు - ప్రజాసేవయని అరిచే వళ్ళు- ఇళ్ళు వంచి చాకిరికి మళ్లరు. వంటి సూటిగా సంధించిన పదునైన అస్త్రాలతో పాటుగా ఓట్లు గుంజి నిను మరిచే వాళ్లే - నీవే దిక్కని వత్తురు పదవోయ్' అంటూ రైతన్న భుజం తట్టి ఆత్మవిశ్వాసాన్ని ప్రోది జేసే విలువైన పద సంపదను అందించిన కొసరాజును ఆనాటి నుండి ఈ నాటివారకూ తెలుగు ప్రజలు అభినందిస్తూనే ఉన్నారు. అయితే ఈ పాటలోని "ఎండిన బీళ్ళు ఇగుళ్ళు వేయటం అనేది మాత్రం ప్రస్తుతం అన్నదాతలకు స్వప్నంగానే మిగులుతోంది. మిగిలిన ప్రతీ వాక్యం అర్థశతాబ్ది తర్వాత కూడా వర్తమాన సమాజానికి వర్తించటం గమనార్హం.

ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా
నీ కష్టమంతా తీరును ఓరన్నా చిన్నన్నా
నవ ధాన్యాలను గంపకెత్తుకొని-చద్దియన్నము మూట గట్టుకుని
ముల్లుగర్రను చేతబట్టుకుని యిల్లాలును నీ వెంట బెట్టుకుని
॥ఏరు॥
పడమటి దిక్కున వరద గుడేసే
ఉరుముల మెరుపుల వానలు గురిసే
వాగులు వంకలు ఉరవడి జేసే-ఎండిన బీళ్లు చిగుళ్లువేసే ॥ఏరు॥
కోటేరును సరిజూచి పన్నుకో
ఎలపట దాపటి ఎడ్లదోలుకో
చాలు దప్పకా కొంఢ్ర వేసుకో - విత్తనము ఇసిరిసిరి చల్లుకో
పొలాలమ్ముకొని పోయేవారూ, టౌనులో మేడలు కట్టేవారు
బ్యాంకులో డబ్బు దాచేవారూ
నీ శక్తిని గమనించరు వారు
పల్లెటూళ్ళలో చెల్లని వాళ్ళు
పాలిటిక్సుతో బతికే వాళ్ళూ
ప్రజాసేవయని అరిచేవాళ్ళూ
ఒళ్ళు వంచి చాకిరికి మల్లరు
పదవులు స్థిరమని భ్రమిసే వాళ్ళే
ఓట్లు గుంజి నిను మారిచేవాళ్ళే
నీవే దిక్కని వత్తురు పదవోయ్
రోజులు
మారాయ్... మారాయ్... మారాయ్...॥ఏరు॥

అలనాటి వహీదా రెహమాన్

వీరి వీరి గుమ్మడిపండు
వీరి పేరేమి?



బాలనేస్తాలు

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడిపండులో వచ్చినవారెవరో గుర్తుపట్టేశారా! మరైతే ఇవాళే ఇప్పుడే ... కార్డు తీసుకుని రాసి మాకు పంపండి. చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

17.7.05 కు **సరైన సమాధానం రాసినవారు**

రాళ్లబండి సౌందర్య, 8వ తరగతి, విశ్వశాంతి హైస్కూల్, శ్రీరాంపూర్. పి.జయశ్రీ, 8వ తరగతి, చిలకలూరిపేట, గుంటూరు. కాలువ శ్రీతన్మయ, 3వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. ఎ.అనిల్, 7వ తరగతి శ్రీచక్రధర్ పబ్లిక్ స్కూల్, సోంపేట, శ్రీకాకుళం. బి.భరత్, 6వ తరగతి, మధు విద్యాలయం, వైరా, ఖమ్మం. ఎస్.అజయ్‌దుర్గాప్రసాద్, మధు విద్యాలయం, వైరా. బి.లావణ్య, 4వ తరగతి, జూలూరుపహాడ్, ఖమ్మం. జి.సాయిభరత్‌రెడ్డి, మోదుకూరు, గుంటూరు. వి.రాజా వంశీధర్, 8వ తరగతి, వి.సౌమ్య, 6వ తరగతి, ఈమని. సాహిత్యలోహిత, 4వ తరగతి, శరత్ చంద్ర, 2వ తరగతి, పాలకొల్లు. ఎన్.కేశవమూర్తి, 2వ తరగతి, ఆదోని, కర్నూలు. దంగేటి గేయశ్రీ, 2వ తరగతి, ముమ్మిడివరం, తూర్పుగోదావరి. జె.భాస్కర్, మహబూబ్‌నగర్. కె.రాజీవ్ గాంధీ, 10వ తరగతి, రొంపిమళ్ల, మధిర, ఖమ్మం. జి.ప్రియాంక, 7వ తరగతి, ఎన్.రవితేజ, 10వ తరగతి, వైరా, ఖమ్మం. దుస్సా అక్షయ్‌కుమార్, 5వ తరగతి, బీరప్ప టెంపుల్‌రోడ్, జనగామ, వరంగల్. ఎం.సబియా, 8వ తరగతి, బండిమెట్ట స్కూల్, కర్నూల్. కె.రమేష్, 9వ తరగతి, మామిడిపల్లి. ఎం.క్రాంతి, 8వ తరగతి, గోపాలరావుగారి వీధి, అద్దంకి. కె.రమేష్, 9వ తరగతి, మామిడిపల్లి. వై.వి.సురేంద్ర, 3వ తరగతి కొమెరపూడి. ఎం.శశికళ, 4వ తరగతి, బ్రాహ్మణచెరువు, పెనుమంట్ర. వై.వి.తరుణ్, 5వ తరగతి, కొమెరపూడి. ఎన్.స్రితారెడ్డి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి. ఎం.శాంతి, 4వ తరగతి, గోపాలరావు వీధి, అద్దంకి.

24.7.05 సమాధానం
వేణుగోపాలరావు

ఆ ఐదు తప్పులేవి?



హేయ్ బుడుగులూ...! పైన కనిపిస్తోందే. అది పింకూ అనే పిడుగు పడకగది. వాడికి ఈ గది అంటే భలే ఇష్టం. చూడ్డానికి చాలా ముచ్చటగా వుందికదూ. కానీ అందులో ఐదు తప్పులున్నాయి. ఈ గదిలో వుండకూడనివి కొన్నయితే, వుండకూడని స్థితిలో వున్నవి కొన్ని. మరి అవేంటో కనిపెట్టండి చూద్దాం.

చిన్నారి చిత్రకారులు



సంక్రాంతి నిఖిత, 7వ తరగతి, ఠాగూర్ విద్యాలయం, కొణిజర్ల, ఖమ్మం.



కె. సత్తిబాబు, 10వ తరగతి, చింతవలస.



జె.నాగరాజు, 8వ తరగతి, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ స్కూల్, మరిపెడబంగ్లా.

చింటు

చీమకు సాయం చేసేద్దాం

హేయ్! ఇది ఒక చీమల రాజ్యం అన్నమాట. ఇందులో రాణి చీమ కూడా వుంది. కుర్చీలో ఎంచక్కా దర్జాగా కూర్చుని వుందే అదే. ఇంకా బోలెడన్ని సైనిక చీమలు, సామాన్య చీమలు, అధికార చీమలు, మంత్రుల చీమలు .... ఇలా చాలా రకాల చీమలు ఈ రాజ్యంలో వుంటున్నాయిలే. కాకపోతే మూడు చీమలను రాణీవారు వెంటనే చూడాలన్నారు. అవేమో ఆహార సేకరణలో ఎక్కడో వున్నాయి. రాణీవారి ఆజ్ఞ ప్రకారం బయలుదేరాయి. కానీ గజిబిజి దారులు వాటిని ఇబ్బంది పెట్టాయి. మీరు వాటికి సాయం చేయొచ్చుకదా.





'బి'తో మొదలయ్యేవి ఏవి?

నేస్తాలూ! ఆర్టిస్టు అంకుల్ మీకోసం బోలెడన్ని బొమ్మలు వేసి పంపారు. ముందు ఆయనకు థ్యాంక్స్ చెప్దామా! అన్నట్టు వీటిలో ఆంగ్ల అక్షరం 'బి'తో మొదలయ్యేవి కొన్ని వున్నాయి. అవేంటో కనిపెట్టండి చూద్దాం. ఎవరు ఎక్కువ రాస్తే వాళ్లు మంచి చిన్నారులంట. మరి ఆలస్యమెందుకు మొదలెట్టండి.

మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! పక్కన కొందరు మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు పంపితే ప్రచురిస్తాం.

ఎటునుంచి చూసినా పద్నాలుగే



హలో చిన్నారులూ...

పక్కన కొన్ని సున్నాలున్నాయికదా. ఏ వరుసలో ఎటునుంచి చూసినా 14 వచ్చేట్టు నింపాలి. అందుకు మీరు 1 నుంచి 9 వరకు అంకెలను వాడుకోవచ్చు. జవాబు పైవారం.

అట్టమీది కథ

కె రాఘవేందర్ రెడ్డి

దేశంలోని రిటెయిల్ రంగంలోకి విదేశీకంపెనీలు పెద్దఎత్తున రాబోతున్నాయి. అవి రావడంతో రిటైల్ వ్యాపారంలో పెనుమార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద మధ్యతరగతి మార్కెట్లలో ఒకటైన భారతదేశంలోకి రావడానికి తహతహలాడిపోతున్నాయి. విదేశీ బహుళజాతి కంపెనీల రిటైల్ దుకాణాలు హైటెక్ సూపర్‌బజార్ల రూపంలో, హైపర్ బజార్ల పేరుతో మన ముందుకు వస్తున్నాయి.



పప్పు-ఉప్పు-నూనె కోసం జీవితంలో ఒక్కసారన్నా కిరాణా, షాపుకెళ్ళకుండా మనమూ మన జీవనవిధానం లేదు. అంతగా పెనవేసుకుపోయిన దాన్ని కిరాణా కొట్టు-సరుకుల అంగడి-చిల్లరకొట్టు-షావుకారు దుకాణం-పచారీ షాపు ఇలా రకరకాలుగా పిలుస్తున్నాం చిన్నపిల్లలయితే మాంఛి హుషారుగా "డుర్రూరూరూర్ర్..."అని నోటి స్కూటరేసుకెళ్లి మరీ అమ్మ చెప్పిన నూనె, చింతపండు, పెసరపప్పు తెచ్చేవాళ్లు. ఎందుకంటే అక్కడ ఏ వ్యాపారీ షావుకారు ముందు విసుకున్నా ఆ పిల్లలడిగిన కొసరు బెల్లం ముక్క పెట్టేవాడు కదా...అందుకన్నమాట. ఆ బాపనయ్య శెట్టి ఆ వీధిలో ఉన్నవారందరితో స్నేహంగా ఉంటాడు. ముందు కాదన్నా మిమ్మల్ని కాబట్టి నమ్మి ఇచ్చినట్లుగా మళ్లీ ఫస్టు వరకూ సరుకులు అప్పు ఇస్తాడు. మన బాగోగుల భోగట్టా చాకచక్యంగా అడిగి తెలుసుకుంటాడు కూడా. అలా ఆయన వ్యాపారం అక్కడివాళ్ల కుటుంబజీవనంతో ముడివేసుకుని సాగుతుంది. ఓ తక్కెడ ముందు గొంతుక్కూర్చుని అందుబాటులో చుట్టూతా పేర్చుకున్న రకరకాల డబ్బాల్లో అపరాలు, కుడివైపో ఎడమవైపో జిడ్డోడుతున్న గోనె సంచిపై ఉంచిన నూనెలు, మరోవైపు చిన్న చాపముక్క మీద ముక్కలు కొట్టేందుకు మద్దుకత్తి దిగ్గొట్టిన బెల్లం అచ్చు, ఈ సరుకులకు దూరంగా దాదాపు దుకాణం బయటగా ఓ పక్కగా పెట్టిన కిరసనాయలు డబ్బాలు, కొలిచే లీటరు అరలీటరు పాత్రలు, వేలాడదీసిన త్రాసు వెనుక కొనముక్కుకు జార్చిన కళ్లజోడు పడిపోకుండా చెవులకు తాళ్లు కట్టుకున్న సేట్‌జీ...ఇదీ ఆ దుకాణం గుర్తుకురాగానే మన మదిలో మెదిలే సీన్. ఇంకొద్ది రోజులు పోతే ఈ సీన్ మన పిల్లలకు పాతాళభైరవి, గుండమ్మకథ, లవకుశ లాంటి పాతసినిమా కథలు చెప్పినట్లుగా ఇలాంటి కిరాణాషాపుల గురించి చెప్పే పరిస్థితి రాబోతోంది. ఎందుకంటే...

ఇప్పటికే వేలాడే తాస్రు దాని వెనుక కూర్చున్న షావుకారులాంటి దుకాణాల రూపురేఖలు పోయి, కౌంటర్లు వచ్చాయి. అద్దాల షోకేసుల్లో ముస్తాబయిన ప్లాస్టిక్ కవర్ల పేకింగుల్లో కందిపప్పు, గుళ్లమినపప్పులు అన్నీ పేర్చిన దృశ్యం వచ్చేసి చాలా కాలమైంది. అదీ పాతబడిపోయి...పెద్దపెద్ద ఆవరణలో రకరకాల ర్యాకుల్లో అమర్చిన ప్యాకెట్లను మనకు కావాల్సినవాటిని

హైపర్‌మార్కెట్స్

తీసుకుని తోపుడుబండిలో...అదే ట్రాలీలో లేండి...వేసుకుని షోగ్గా షాపింగ్ చేసుకునే సూపర్ బజార్లు యూరియా వేస్తే పెరిగే మొక్కల టైపులో పెరిగిపోయాయి. మరైతే ఏంటిప్పుడు ఇంత స్పెషల్‌గా చెప్పుకోవాల్సిన హాట్‌ఛాట్?!

చిల్లరకొట్టు అడ్రస్సు గల్లంతు!

"జీ...భూమ్...బా...భషూ...మ్" అని ఓ ప్రపంచ మాంత్రికుడు గ్లోబలీకరణ మంత్రదండం తిప్పేస్తున్నాడు. దానిమూలంగా అన్ని దేశాల గేట్లు బార్లా తెరుచుకుంటున్నాయి. వాటిద్వారా ఏ నిబంధనలూ...ఏ అడ్డూ ఆపూ లేకుండా చేల్లో పడ్డ దున్నపోతుల్లా విదేశీ పెట్టుబడులు దూసుకొస్తున్నాయి. స్వదేశీ కంపెనీలు, స్వదేశీ సేవారంగాల షట్టర్లు మూసేస్తున్నాయి. ఈ బుల్డోజింగ్‌లో మన చిల్లరకొట్ల వంతు ఇప్పుడు.

దేశంలోని రిటెయిల్ రంగంలోకి విదేశీకంపెనీలు పెద్దఎత్తున రాబోతున్నాయి. అవి రావడంతో రిటైల్ వ్యాపారంలో పెనుమార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద మధ్యతరగతి మార్కెట్లలో ఒకటైన భారతదేశంలోకి రావడానికి తహతహలాడిపోతున్నాయి. మన ఏలికలు ప్రవేశపెడుతున్న సరళీకరణా విధానాల మూలంగా ఎన్నో విదేశీ కంపెనీలు మన రోజువారీ వినియోగ వస్తువులను తయారుచేసే, అమ్మే రంగంలోకి వచ్చేశాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్గర్నుంచి అన్నీ విదేశీయమైనవే అయిపోయాయి. ఫారిన్ కంపెనీలు గత ఇరవై ఏళ్లగా ఒకటొకటిగా వచ్చేసి మార్కెట్టులో తమ అడ్డా సుస్థిరం చేసేసుకుంటున్నాయి. గుడారంలోకి ముందు మెడ, ఆ తరువాత ముందరి కాళ్లు, ఆ తరువాత్తరువాత ఆ వ్యాపారినే బయటకు తోసేసిన అరేబియా ఒంటె కథలాగా స్థానికంగా ఉన్న కంపెనీల స్వాధీనానికో, మూత వేయించడానికో కాచుక్కూచున్నాయి. విదేశీ పెట్టుబడులను రిటైల్ వ్యాపార రంగంలోకి కూడా అనుమతించే విషయమై చర్చ జరుగుతోంది. ముహూర్తం ఎప్పుడని డబ్ల్యూ టి వో (ప్రపంచ వాణిజ్య సంస్థ) మన దేశాధినేతల్ని తెగ వాయించేస్తోంది.

రిటైల్ రంగం మన దేశంలో ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తుంది. చిన్న చిన్న పెట్టుబడిదారుల జీవనగమనాలు సాఫీగా సాగేందుకు తోడ్పడుతున్నాయి. ఆ కొట్టుకీ ఈ కొట్టుకి, వారి వ్యాపారానికీ, వీరి వ్యాపారానికి పోటీలాంటిది వచ్చినా ఎవరికీ నష్టంలేదు. కానీ ఇప్పటికే దేశంలోనే ఉన్న బడా పెట్టుబడీదారులు రిటైల్ రంగంలోకి ప్రవేశించి క్రమంగా భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పెద్ద చేపలు చిన్న చేపల్ని మింగటానికి సహజంగానే ప్రయత్నిస్తాయి. మార్కెట్టుని శాసిస్తాయి. పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చిందన్నట్లు "సామ్రాజ్యవాద గంటలు మెడలో కట్టుకున్న పిల్లి" తయారయ్యింది. విదేశీ బహుళజాతి కంపెనీలు ఈ రిటైల్ దుకాణాలు హైటెక్ సూపర్‌బజార్ల రూపంలో, హైపర్ బజార్ల పేరుతో మన ముంగిటకు వస్తున్నాయి.

సూపర్‌బజార్లు-బంగారు గుడ్ల బాతులు

గత రెండు మూడు దశాబ్దాలుగా ఈ రిటైల్ రంగంలోకి సూపర్‌బజార్లు ప్రవేశించాయి. వినియోగదారులకు కావాల్సిన అన్ని వస్తువులను ఒకేచోట అందించే లక్ష్యంతో ఈ బజార్లు అవతరించాయి. ఓ పదేళ్లుగా సూపర్‌బజార్లు చిన్నా పెద్దా పట్టణాలకు బాగా వ్యాపించాయి. ఇప్పటివరకూ కంపెనీ స్థాయిలో సాగని ఈ చిల్లరవ్యాపారరంగం పెద్ద కంపెనీల కళ్లకు బంగారు గుడ్లు పెట్టే బాతులాగా కన్పించింది. అంతే...ఇందులోకి మునుపెన్నడూ లేని స్థాయిలో అత్యంత భారీగా రిటైల్ వ్యాపారాలు మొదలయ్యాయి. ఆర్ పి గోయంకా కంపెనీ "ఫుడ్ వరల్డ్" పేరుతో ఎయిర్ కండీషన్డ్ సూపర్‌బజార్లు రాష్ట్రమంతటా ప్రారంభించింది. ఆ తర్వాత 'జెయింట్' పేరుతో 'హైపర్ మార్కెట్టు'ను ప్రారంభించింది. ఇప్పుడీ జెయింట్ "స్పెన్సర్స్" బ్రాండ్ పేరుతో కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ఇరవై ఏళ్ల క్రితం నుంచి మొదలైన "త్రినేత్ర సూపర్‌బజార్"లు కాలక్రమంలో రాష్ట్రంలో పలుచోట్ల వ్యాపించి రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇప్పుడీ సంస్థ బెంగుళూర్‌కి చెందిన "ఫాబ్‌మాల్"తో కలసి మరిన్ని రిటైల్

హైపర్‌బజార్లది లాభాల దృష్టే!

విజయవాడ, దాని పరిసర గ్రామాల్లోని 13 బ్రాంచీల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ "విజయకృష్ణా సూపర్‌బజార్" గత 40 సంవత్సరాలుగా వారి నిత్యావసరాలు తీరుస్తోంది. మహాత్మాగాంధీ రోడ్డులోని మెయిన్ బ్రాంచ్, రింగ్‌రోడ్డు, మాచవరం, సత్యనారాయణపురం, కొత్తపేట, భవానీపురం, రామవరప్పాడు రింగ్, దుర్గగుడిపై ఐదు రైతుబజార్లలో ప్రత్యేక దుకాణాల ద్వారా విక్రయాలుచేస్తోంది. మార్కెట్ ధరల్ని నిర్ణయించడంలో సూపర్ మార్కెట్ల పాత్ర ఎలాంటిదో తెలుసుకోవాలనుకుంటే ఆ సంస్థ ఎమ్‌డి జి. సాంబశివరావు ప్రజాశక్తితో పంచుకున్న అభిప్రాయాలు చదవాల్సిందేమరి!

అంతర్జాతీయ సంస్థలేర్పాటు చేసిన సూపర్‌బజార్లలోని సరుకుల ధరలను వినియోగదారులు ప్రతిక్షణమూ తెలుసుకుంటూనే ఉంటారు. వాటికన్నా తక్కువ ధర ఉన్నప్పుడే ఇక్కడ కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తారు. దీనికంతటికీ కారణం సమాచారవిప్లవం. దీని ఫలితంగానే వినియోగదారుడు ఇంట్లోకూర్చుని ఉత్పత్తుల వివరాలు, ధరలు తెలుసుకుంటున్నాడు. ఎక్కడేం కొనుగోలు చేయాలో నిర్ణయించుకుంటున్నాడు. పచారీ, ఫ్యాన్సీ అవసరాలు తీర్చడానికి కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలు లెక్కలేనన్నున్నాయి. అయినా చాలామంది ప్రజలు వీటిలో కొనడానికి సుముఖంగా లేరు. సూపర్ మార్కెట్లో కొనడానికే మక్కువ చూపుతున్నారు. దీనికి కారణం నాణ్యత, క్వాంటిటీలో నిబద్ధతే . 1998-99 సంవత్సరంలో 13.99 కోట్లు ఉన్న మా టర్నోవర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 24 కోట్లా 45 లక్షలవడమే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. మా సంస్థకు జిల్లాకలెక్టర్ అధ్యక్షులు. విదేశాల నుంచి దిగుమతిచేసుకునే వస్తువులతో కొన్ని బహుళజాతి సంస్థలు సూపర్ మార్కెట్లనేర్పాటుచేశాయి. లాభార్జనే ధ్యేయంగా ఏర్పడ్డ అంతర్జాతీయ వ్యాపార సంస్థలు, బహుళజాతి సంస్థలు వీటి నిర్వహణావ్యయం భారీగా ఉండటం వల్ల అధిక ధరలకు విక్రయించే పరిస్థితి తలెత్తుతుంది. విషయాన్ని ప్రజలు గమనిస్తే వీటివల్ల మాకు ఎలాంటి పోటీ ఉండదు.

షాప్‌లను, హైపర్‌మార్కెట్లను తెరవడానికి వ్యూహాలను రచిస్తోంది.

వామ్మో ఎన్ని బజార్లో...!

ఆర్పీ గోయంకా సంస్థ, మలేషియాకు చెందిన "డెయిరీ ఫామ్ ఇంటర్నేషనల్" కలిసి తమ ఫుడ్ వరల్డ్, హెల్త్ అండ్ గ్లో స్టోర్‌లను పెంచనున్నాయి. తమ షాపర్స్ స్టాప్, ప్రోవోగ్ స్టోర్‌లను కూడా పెంచుకోవాలని చూస్తున్నాయి. దాదాపు 500కోట్ల రూపాయల పెట్టుబడితో దేశంలోని ప్రధాన నగరాలలో, బి-గ్రేడ్ నగరాలలో మినీ సూపర్, సూపర్, హైపర్ మార్కెట్లను తెరుస్తున్నారు. గోద్రేజ్ కంపెనీ ముంబయిలో "ఆగ్రోవెట్" పేరుతో పళ్లు, కూరగాయల షాపులను ఏర్పాటు చేసింది. కె. కె. మోడీ సంస్థ "ట్వంటీఫోర్ ఇంటూ సెవెన్ కన్వీనియెన్స్ స్టోర్స్"ను ఇటీవలే న్యూఢిల్లీలో ప్రారంభించింది. అలాగే హీరో కంపెనీ "7-ఎలెవెన్" స్టోర్స్ తరహాలో కన్వీనియెన్స్ స్టోర్స్‌లను ప్రారంభించాలని చూస్తోంది. విప్రో, రిలయెన్స్ లాంటి "తెల్లఏనుగులు" సైతం ఈ చిల్లరమల్లర వ్యాపార రంగంలోకి రావాలని ఎంతగా విువ్విళ్లూరుతున్నాయో చెప్పలేం!

సందట్లో సడేమియా...

మన దేశంలోనే మన వాళ్లే వ్యాపారంలో పోటీపడి ఎవరి రొట్టె వాళ్ళు దక్కించుకోవాలని చూస్తుంటే విదేశీ బహుళజాతి పెద్దన్నయ్యలు నేనంటే నేనని తయారవుతున్నారు. ఇలా చెయిన్‌స్టోర్స్ భారీగా పెరిగితే చిన్న దుకాణాలు, స్వదేశీయ రిటైల్‌వ్యాపార రంగం ఉంటుందా తిరుమలేశా అని అడిగితే...అలాంటి భయమ్స్ నో నీడ్సూ...ఎవరి బేరాలు వాళ్లకి ఉంటాయని ఒక ప్రభుత్వాధికారి అంటున్నారు. విదేశీ కంపెనీలు ప్రవేశించి తమ దుకాణాలు తెరిచినంత మాత్రాన నష్టం లేదని ఢంకా కాదుగానీ బల్లలు చరుస్తున్నారు. ఏం చేస్తారు...ఏలికలు విదేశీసంస్థలకు ఎర్రతివాచీలు పరుస్తుంటే...వందిమాగధ గజతురగపదాదిగణాలు బాకాలు ఊదవా మరి!

ఇప్పటికున్న వినియోగదారులుగా ఉన్న కుటుంబాలు 2003 నాటికి 460 లక్షలుండగా ఇప్పుడు 1240 టు 1240 లక్షలుగా చేరుకోబోతోందని హిందుస్థాన్ లివర్ లిమిటెడ్‌తో కూడిన ఎన్‌సిఏఇఆర్ వారి సర్వేలో వెల్లడైంది. ఇంత మార్కెట్టు ఆ బహుళజాతి కంపెనీల నోరూరదా చెప్పండి?! తమ చేతుల్లో సూట్‌కేసులు పెట్టుకుని, వాటిల్లో పెట్టుబడి పెట్టుకుని వాలిపోరామరి! అదే జరుగుతోంది.

ఇంతకీ మనం ఏమందాం చెప్పండి అక్కయ్యగారూ?!...మళ్లీ తక్కెడ వేలాడదీసిన పాతదుకాణాలే కావాలందామా?! అలా కోరుకోవడం కాదుగానీ... ఆ దుకాణదారు వద్ద మిగిలిన లాభం మన వీధి చివర ఆయనింట్లోనే ఉంటుంది. స్వదేశీ షావుకారి సంపాదన స్వదేశంలోనే మళ్లీ వేరే చోటకి కొనుగోలు ద్వారా ఇక్కడిక్కడే ఉండిపోతుంది. మన జాతీయ సంపదగానే మారకమవుతూ ఉంటుంది పిన్నిగారూ...కానీ వేరేవేరే దేశాల కంపెనీలవాళ్లు వచ్చి మనం కొనే కిలో పప్పు, అరకిలో పంచదార, వందగ్రాముల జీలకర్రల్లో మిగిలే లాభాలు సముద్రాలు దాటి వెళ్లిపోతాయి. అంటే మన కిరాణాషాపుల "హైజాకింగే" ఈ "హైపర్‌బజార్ల"ని అనుకోవచ్చు. ✤

హైపర్ విశాఖ

విశాఖ నగరంలో ఉన్న హైపర్ మార్కెట్లలో ఆవకాయ నుంచి ఆభరణాల వరకూ, గుండు సూదు నుంచి కంప్యూటర్ల వరకూ అన్ని వస్తువులూ ఒకేచోట దొరుకుతున్నాయి. కాయగూరలు కూడా ఇక్కడ అమ్ముతున్నారు. కాలు మరోచోట పెట్టనవసరం లేకుండా సమస్తవస్తు సంపద ఇక్కడ లభ్యమవుతోంది. దీంతో ధనికవర్గమే కాకుండా మధ్యతరగతి ప్రజానీకం కూడా వీటివైపు మొగ్గు చూపుతోంది. అత్యంత అధునాతనంగా లోపలికి అడుగుపెట్టగానే మరో ప్రపంచంలో కాలుమోపినట్టుండే ఈ హైపర్‌మార్కెట్లలోకి వెళ్లడమే ఒక స్టేటస్‌గా భావించే మధ్యతరగతి వర్గం విశాఖలో ఎక్కువగా ఉంది. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులైతే నెలకొక్కమారు పెద్ద మొత్తంలో అన్ని వస్తువులూ కొనుక్కుంటారు. అన్నీ వస్తువులూ ఒకేచోట లభించే అవకాశం హైపర్ మార్కెట్లలో ఉండటంతో ఎంతదూరంగా ఉన్నా వీటి సంఖ్య, గిరాకీ కూడా పెరుగుతోంది. ఫలితంగా సహకార రంగంలో నడుస్తున్న సూపర్ బజార్లు అమ్మకాలు లేక వెలవెలబోతున్నాయి. నష్టాలను చవిచూస్తూ మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. విశాఖ నగరం నడిబొడ్డునున్న సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో బహుళజాతి సంస్థలు నడుపుతున్న హైపర్ మార్కెట్లలోలాగ దొరకని వస్తువంటూ లేదు. అందుకు సిద్ధంగా లేనివి మూతపడుతున్నాయి. ఒకవైపు బహుళజాతి సంస్థలకు చెందిన హైపర్ మార్కెట్లు, వ్యాపార రంగంలో ఇప్పటికే బాగా స్థిరపడినవర్గాల పోటీని, తాకిడిని తట్టుకోవడానికి త్రినేత్ర, నీలగిరీస్, కరాచీవాలా, ఎంవిపి వంటి స్థానిక సూపర్ మార్కెట్లు మరింత ఆధునీకరణ, విస్తరణవైపు దృష్టి సారిస్తున్నాయి. అందుకు సిద్ధంగా లేనివి మూతపడుతున్నాయి. అథవా వీరు ఆధునీకరణ, విస్తరణ వైపు మొగ్గు చూపించినా హైపర్ మార్కెట్ల వ్యాపారాన్ని లాక్కోవడంలో విఫలమవుతున్నారు.

ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించం
ప్రకాశ్ కారత్



ప్రకాశ్ కారత్

చిన్న మార్కెట్లను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విదేశీ పెట్టుబడులకు అనుమతినిస్తే దేశంలోని ఎనిమిది శాతం మందికి ఉపాధి పోతుంది. 14 శాతం మన జాతీయ స్థూల ఆదాయం దెబ్బతింటుంది. అందువల్ల ఎట్టిపరిస్థితుల్లోనూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను సిపిఐ(ఎం) అనుమతించబోదు. కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలుచేసేదిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం.

హోరు హోరుగా విదేశీ దుకాణాల జోరు

విదేశీ రిటైల్ సంస్థలకు అనుమతి లభిస్తే ముందుగా ప్రవేశించబోయేది అమెరికాకు చెందిన అతిపెద్ద రిటైల్ సంస్థ వాల్ మార్ట్ అని తెలుస్తోంది. ఇది మహీంద్రా కంపెనీతో కలిసి రిటైల్ రంగంలోకి ప్రవేశిస్తుందేమోనన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా టర్గెట్, జెసిపి, బెస్ట్‌బై, స్టార్‌బక్స్, కింగ్‌షిషర్, మార్క్స్ అండ్ స్పెన్సర్, టెస్కో, న్యూ కర్రేఫోర్, కాసినో, జర్మనీకి చెందిన మెట్రో, దక్షిణాఫ్రికాకు చెందిన షాప్‌రైట్ , హాంకాంగుకు చెందిన ఎ.ఎస్ వాట్సన్ కంపెనీలు మనదేశంలోకి ప్రవేశించే అవకాశాలున్నాయి. ఎఫ్. వాట్సన్‌కు ప్రపంచవ్యాప్తంగా 6,200 షాపులున్నాయి. దాదాపు 87 వేల మంది పనిచేసే ఈ సంస్థ వచ్చే ఏడాదికి దేశంలోకి ప్రవేశించొచ్చు. అమెరికాకు చెందిన వాల్ మార్ట్ 30 వేల కోట్ల డాలర్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అతిపెద్ద రిటైల్‌సంస్థ. దీనికిప్పటికే ఇక్కడ సోర్సింగ్ ఆఫీసులున్నాయి. ఇది గత ఏడాదిలో మన దేశం నుంచి 150 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది.

తెలివి - అతి తెలివి



ఒక ట్రెయిన్‌లో ఒక ఊరికి ముగ్గురు ఆర్థికవేత్తలు, ముగ్గురు గణితవేత్తలు ప్రయాణించాల్సి వచ్చింది. ఆర్థికవేత్తలు ముగ్గురికి కలిపి ఒక టిక్కెటే తీసుకున్నారు. గణితవేత్తలు మాత్రం మూడు తీసుకున్నారు. టిసి చెకింగ్‌కు రావటం చూసి ముగ్గురు ఆర్థికవేత్తలు ఒక టాయిలెట్‌లో దూరారు. టిసి టాయిలెట్‌లో మనుషులున్నట్లు అనుమానించి టికెట్ టికెట్ అని అడిగాడు. లోపలి నుండి ఒక చెయ్యి బయటకు వచ్చి టికెట్ ఇచ్చింది. దానిపై టిక్కుపెట్టి టిసి వెళ్లిపోయాడు. ఇదంతా చూసిన గణితవేత్తలు తాము మూడు టిక్కెట్లు కొని డబ్బు వృథా చేసుకున్నామని బాధ పడ్డారు. తిరుగు ప్రయాణంలో ఆ నష్టాన్ని పూడ్చుకోవాలనుకొని ఈ సారి ఒకటిక్కెట్ మాత్రమే తీసుకున్నారు. ఆర్థికవేత్తలు ఈ సారి టికెట్టు అసలు కొనలేదు. టిసి రావటాన్ని చూసి గణిత వేత్తలు ముగ్గురూ టాయిలెట్‌లో దూరారు. టాయిలెట్ వెలుపల టికెట్ టికెట్ అన్న పిలుపు వినపడి లోపలి నుండి ఒక చెయ్యి టిక్కెట్ ఇచ్చింది. అయితే అది తిరిగి వారికి రాలేదు. టిసి బదులు ఆర్థికవేత్తలు ఆ టికెట్ తీసుకొని వేరే టాయిలెట్‌లో దూరారు.

ఆరోగ్యం

డా॥ నాగినేని భాస్కరరావు

ఇల్లు శుభ్రం ఒళ్ళు పదిలం

మనం శరీర పరిశుభ్రతతో పాటు పరిసరాలను, ఇంటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకొన్నప్పుడే ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోగలుగుతాము. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. అంటే కాలుష్యాలు లేకుండా ఉండాలి. నేడు మన చుట్టూ ఉన్న వాతావరణంలోని గాలి, నీరు రకరకాలుగా కలుషితమౌతున్నాయి. వీటికి తోడు ఘన పదార్థాల వ్యర్థాలు కూడా వచ్చి కలుస్తున్నాయి. పట్టణాల్లో వాహనాలు వెదజల్లుతున్న పెట్రోలు, డీజిల్ వ్యర్థాలు కూడా వాతావరణాన్ని కలుషిత పరుస్తున్నాయి. పల్లెల్లో వ్యవసాయ రంగంలో వాడే ఎరువులు, క్రిమిసంహారక రసాయనాలు, బహిరంగ మూత్ర, మల విసర్జనలు, ఎక్కడబడితే అక్కడ ఉమ్మివేయడం, మురుగునీటి క్రమబద్ధీకరణ లేకపోవడం మొదలైనవి పరిసరాల కాలుష్యానికి దారితీస్తున్నాయి. పెరిగిన రవాణా, ప్రసార మాధ్యమాలైన రేడియో, టీవీ ప్రసారాలను పెద్ద శబ్దంతో వినడం మొదలైనవి పరిసరాల కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఇవి సగటు మానవుని జీవితాలకు పెను సవాళ్ళుగా మారిపోయాయి. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రభుత్వం, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాల్సిన పని.

నీరు సమస్త జీవులకు కావాల్సిన పంచ భూతాలలో ఒకటి. ప్రకృతి ఇచ్చిన సొత్తు. మనిషి నాగరికత నీటితోటే. అలాంటి నీరు రకరకాలుగా కాలుష్యానికి గురై అనేక జబ్బులు, ఇతర కష్టాలు కల్గిస్తున్నది. పారిశ్రామిక సంస్థల్లో పర్యావరణ సూత్రాలను అలక్ష్యం చేయడం వల్ల, పట్టణాల్లో పెరిగిన జనాభా వల్ల, వాహనాల వల్ల, బావుల వద్ద, చెరువుల వద్ద స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, పారిశ్రామిక వ్యర్థాలను వదలడం, మూత్ర, మల విసర్జన చేయడం, నదుల్లో పుష్కర స్నానాలంటూ లక్షలాది మంది సామూహిక స్నానాలు చేయడం, వరదకు కొట్టుకు వచ్చే మృత కళేబరాలు, మరణించిన జల చరాలు, కుళ్ళిన వృక్షాలు, విగ్రహ నిమజ్జనాలు, తాగునీటి పైపుల పక్కనే మురుగునీటి పైపులు ఉండటం, సముద్రాలలో చాలీ చాలని భద్రతలతో జరిపిన అణు పరీక్షలతో, తిను బండారాలపై ఈగలు, దోమలతో, కూరగాయలు, పండ్లపై చల్లిన క్రిమి సంహారకాలు, రోడ్లపై విసిరిన ఆసుపత్రి వ్యర్థాలు, పరిశుభ్రత పాలించక సరిగ్గా కడగకుండా పాత్రలు వాడటం మొదలైనవి కాలుష్యానికి కారణమవుతున్నాయి. కలుషిత నీటి వల్ల కలరా, టైఫాయిడ్, కామెర్లు, కండ్లకలకలు, నీళ్ళ విరేచనాలు, వాంతులు, పరాన్న జీవుల జబ్బులు వస్తాయి. నిలిచిన కలుషిత నీటితో మలేరియా, ఫైలేరియాలు వ్యాపిస్తున్నాయి. గాలిలో దుర్వాసన ప్రబలి ప్రజల్ని బాధపెడుతున్నాయి. భూగర్భ జలాలు కూడా కలుషిత మవుతున్నాయి.

ఇంటిలోకి గాలి, వెలుతురు సక్రమంగా వచ్చేట్లు నిర్మించుకోవాలి. వారానికి ఒకసారైనా ఇంటిని పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు, బొద్దింకలు, పురుగులు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో ఎక్కువ తేమ లేకుండా చూసుకోవాలి. ఉతికిన బట్టలను చక్కగా మడిచి పెట్టుకోవాలి. విడిచిన బట్టలను ఒక పెట్టెలో వేయాలి. రోజుకు రెండు సార్లయినా ఇంటిని ఊడ్చి చెత్తను చెత్త కుండీలో వేయాలి. చెట్లు ఉన్నట్లయితే రాలిన ఆకుల్ని రోజూ ఊడ్చుకోవాలి.

ఇంటి వాడకంలో బయటకు వెలువడే వ్యర్థమైన నీటిని సక్రమంగా బయటకు పోయేటట్లు లేదా కూరగాయలు పండించుకునేందుకు మళ్ళించాలి. ఇంటికో ఇంకుడు గుంత ఉండాలి. సాధ్యమైనంత వరకు పడకగది విడిగా ఉండాలి. ఆ గదిలో టీవీ ఉండకూడదు. పక్క బట్టలను మూడు రోజులకొకసారి మార్చుకోవాలి. ఇంటికి సంవత్సరానికి ఒకసారైనా సున్నం లేక రంగులు వేయించాలి. ఇంటి పరిశుభ్రతను ఇంటిలోని వారంతా కలిసి నిర్వహించాలి.

పైన పేర్కొన్న జాగ్రత్తలను పాటిస్తే మన ఆరోగ్యాన్ని చాలా వరకూ కాపాడుకోగలుగుతాము. జబ్బులకు దూరంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలుగుతాము. ✤

కథ

వి.వి.

ఎవడి గోల వాడిదే...

కెమెరామన్‌తో కలిసి లీల ఆఫీసు నుండి బయటపడింది. ఆమెలో ఉత్సాహం ఉరకలేస్తోంది. టీవీ రిపోర్టర్ తొల్లి అసైన్‌మెంట్‌లోనే మంచి పేరు సంపాదించాలని ఉవ్విళ్ళూరుతోంది. పైగా తెలిసిన గృహ హింస అంశం మీద అసైన్ చేసినందుకు ఎగిరి గంతేసింది. ఆ ఉత్సాహంతోనే అన్ని తరగతుల ప్రజలుండే అశోక్‌నగర్‌కు చేరుకుంది.

"మేము టిజి (తొట్టి గ్యాంగ్) టీవీ నుండొచ్చామండీ. మీ పేరుతో పాటు మీరేం చేస్తుంటారో చెబుతారా?"

"నా పేరు సుబ్బారావండి. నిన్ననే ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు బదిలీపై వచ్చాను. ఇప్పుడే ఇల్లుసర్ది బయట పడ్డాను. మీకేం కావాలో చెప్పండి."

"గృహ హింస గురించి మీ అభిప్రాయం చెబుతారా?" మైకు సుబ్బారావు మూతికానించి ఏం చెబుతాడోనని గుడ్లప్పగించి చూస్తోంది లీల.

"ఓ! దానికేం... ఇప్పటిదాకా దాన్నే అనుభవించి వస్తున్నాను. ఎంత కావాలంటే అంత చెబుతాను. అసలీ అద్దింటి యజమానులున్నారే! చండశాసనులండి. అడ్వాన్సుగా రెండు మాసాల అద్దివ్వందే ససేమిరా అన్నారు. టొంటీఫోర్ అవర్స్ వాటరన్నారు. తీరా ఇంట్లో దిగాక టొంటీఫోర్ అవర్స్ తరువాత వస్తాయన్నారు. ఏదో దేవుడి ఫొటోలు తగిలించుకుందాం కదా! అని రెండు మేకులు కొడితే గయ్‌మంటూ దూకిందా యజమానురాలు..." ధారావాహికంగా సాగుతున్న సుబ్బారావుకు లీల అడ్డుపడింది. "అది కాదండీ! గృహ హింస గురించీ..." అంటుండగానే సుబ్బారావు అందుకున్నాడు. "అదేనమ్మా అద్దె యజమానుల గృహ హింస గురించే..." అన్నాడు. "ఓహో... చాలా బాగుందండి... ఎన్నో విషయాలు సూటిగా చెప్పిన మీకు మా ధన్యవాదాలు" అని 'అద్దెవాసుల గృహ హింస సేకరణ పూర్తయింది. దీని తరువాత...' స్వగతంగా ఆలోచిస్తూనే పక్కింట్లోకి అడుగుపెట్టింది.



అప్పుడే తలుపు గొళ్ళెంపెట్టి బయటికొస్తున్న పాతికేళ్ళు నిండని ఓ యువతి ఎదురు పడింది. లీల పరిచయ వాక్యాలు పూర్తిచేసి "మీ పేరు..." అంటూ ఓ దీర్ఘం తీసింది 'మనీలా' అని ముక్తసరిగా సమాధానమిచ్చింది. "మీకు పెళ్ళయిందా?" లీల ప్రశ్నించింది.

"లేదండి" అంటూ సిగ్గుతో తలదించుకుని కాలిబొటన వేలితో నేలపై గీస్తోంది.

"అయ్యో! అంత సిగ్గుపోతారేంటండి. ఊరికే అడిగాను. గృహ హింస గురించి మీ అభిప్రాయం..."

"అబ్బ! నాగోడు వినేవాళ్ళు లేరనుకున్నాను. మీరడిగినందుకు థాంక్సండీ! నెల తిరిగిందంటే చాలు... పాలబిల్లు, అద్దె డిమాండ్, పనిమనిషి బిల్లు, లాండ్రీ బిల్లు... ఇలా ఒకటేమిటండీ అన్నీ ఒకేసారి చుట్టుముడతాయి. అరే.... ఇంకా జీతం రాలేదండీ! ఓ వారం ఆగండంటే ఒక్కరూ వినరే ... ప్రయివేటు కంపెనీలో పనిచేసేటప్పుడు ఒకటో తేదీకే జీతం రావాలంటే ఎలా వస్తుందండి... వీరందరికీ ఎలాగో ఒకలా సర్దిచెప్పినా... తమ్ముడి స్కూలు ఫీజు, వృద్ధాశ్రమానికి అమ్మఫీజు, కరెంటు బిల్లు... ఎలా... ఎవరికెలా సర్దాలో తెలీక సతమతమవుతున్నానంటే నమ్మండి. మధ్యతరగతి గృహాల్లో ఈ సర్దుబాటు హింస ఒక నాటితో తీరేది కాదండి."గుక్క తిప్పకుండా చెప్పేసిందావిడ.

ఎన్నో విషయాలు చెప్పినందుకు లీల ఆమెకు ధన్యవాదాలు చెప్పింది. ఇది మధ్య తరగతి గృహ హింస కాబోలు అనుకుంటూ పక్కవీధిలోకి మళ్ళగానే స్కూలుకెళ్ళే ఆడపిల్లలు ఎదురుపడ్డారు. ఎంతో ఉత్సాహంగా లీల వాళ్ళ దగ్గరకెళ్ళి ఆపేసింది. పరిచయ వాక్యాలు పూర్తిచేసి కెమెరా ఆన్ చేయించి గృహ హింసపై వారి అభిప్రాయాన్ని కోరింది.

"ఓ.... దానికేం ఆంటీ! బోల్డన్ని చెబుతాం. ఇప్పట్నించి సాయంత్రం దాకా... టీచర్లు ఏం చెప్పినా వింటాం... ఒక్క ముక్క అర్థం కాకున్నా అర్థమైనట్టే నటిస్తాం. డిక్టేషన్... ఇంపోజిషన్... హోంవర్కు అప్పగింత అంటూ తీరికలేని అభ్యాసం చేయిస్తారు. సాయంత్రానికి ఇక ఈ క్లాసు హింస తప్పింది బతుకు జీవుడా అంటూ ఇంటికెళ్తాం. వెళ్ళీ వెళ్ళగానే స్నానం చేయమని అమ్మ డిమాండ్. అది పూర్తి చేసి టివి పెట్టుకుంటే హోం వర్కు చేయమని అమ్మ కోసమని ఏ కథల పుస్తకమో పట్టుకుంటే 'కూటికొచ్చేదా? గుడ్డకొచ్చేదా? నాలుగు పాఠాలు చదివితే పదిమార్కులొస్తాయ్' అంటూ నాన్న సణుగుడు. ఇటు క్లాసు హింస తప్పించుకుంటే అటు గృహ హింస... అది తప్పించుకుంటే ఇది... ఇది తప్పించుకుంటే అది... అంటూ నాన్‌స్టాప్‌గా సాగిన ఓ పాప ఉపన్యాసానికి లీలకు కళ్ళు తిరిగినట్లయింది. కెమెరా ఆఫ్ చేయించి 'అబ్బ! చిన్న వయసులోనే ఎంత పెద్ద హింస అనుభవిస్తున్నారో" అనుకుంటూ ఆఫీసుకు బయలుదేరింది. స్వల్ప వ్యవధిలోనే 'అద్దెయజమానుల గృహ హింస, మధ్యతరగతి గృహ హింస, చిన్న పిల్లలకు క్లాసు హింస, కన్నవాళ్ళ గృహ హింస'...ఇలా ఎన్ని సేకరించానో అని మురిసిపోతూ ఏకాఏకీ ఎడిటర్ రూములోకే జొర బడింది. తనను తాను పరిచయం చేసుకుని తాను సేకరించిన విషయాలను వివరించింది. పైగా "చాలా బాగున్నాయి కదండీ" అంటూ తనకు తానే కితాబిచ్చుకుంది. ఎడిటర్ తలపట్టుకుని "ఎవరమ్మా నీకు ఉద్యోగమిచ్చింది"? అని మాత్రం అడిగాడు.

"న్యూస్ ఎడిటరండీ!" ఠకీమని సమాధానమిచ్చింది లీల.

"ఆయన్నే కలువు తల్లీ" అంటూ "ఎక్కడ దొరికార్రా బాబూ ఈ పరమానందయ్య శిష్యులు" అనుకుంటూ కుర్చీలోంచి లేచి బయటికెళ్ళాడు.

లీల నుంచి వివరాలు విన్న న్యూస్ ఎడిటర్ చంద్రం "వెరీగుడ్" అని ప్రశంసించాడు. ఎడిటర్ స్పందనతో కుంగిపోయిన లీల హమ్మయ్య! అని గుండెలనిండా శ్వాస పీల్చింది. న్యూస్ ఎడిటర్ దిగువ వ్యాఖ్యానాన్ని జోడించి దాన్ని రిలే చేశారు.

"గృహ హింసను అరికట్టడానికి ఓ చట్టం అవసరమని భావించిన ప్రభుత్వం ఓ బిల్లును రూపొందించి కేబినెట్‌తో ఆమోదింపజేసింది. అది నేడో రేపో పార్లమెంటు ముందుకు రాబోతోంది. గృహ హింస గురించి పార్లమెంటు సభ్యుల్లో ఎందరికి అవగాహనుందో తెలీదు గాని సామాన్యుల్లో చాలా మందికి దీని గురించిన అవగాహన లేదని మా రిపోర్టర్ లీల సేకరించిన వివరాలను బట్టి తేలింది." ఈ వ్యాఖ్యానంతో లీల సేకరించిన ఇంటర్వ్యూలన్నీ రిలే అయ్యాయి. అది పూర్తికాగానే "దీన్ని బట్టి తేలేదేమంటే గృహ హింసకు వ్యతిరేకంగా సామాజికోద్యమాలు సాగాలి. ప్రజల్లో ఆ చైతన్యం వెల్లివిరియాలి. అప్పుడే ఏ చట్టమైనా విజయవంతమవుతుంది."

కళ్ళార్పకుండా ఈ కార్యక్రమాన్ని చూసిన లీల అవాక్కయింది. 'అంత తెలివి తక్కువగా చేసిన ఇంటర్వ్యూలను ఇంత బాగా రిలే చేశారా?' వెంటనే తేరుకుని ఎవరే చీవాట్లేస్తారోననుకుంటూ న్యూస్ ఎడిటర్ ఎదుట పడింది. "కంగ్రాజ్యులేషన్స్ లీలా! నిన్న నువ్వు చేసిన అసైన్‌మెంట్ చాలా బాగుందంటూ వందలకొద్దీ ఫోన్లొచ్చాయి. వచ్చే వారం మరో అసైన్‌మెంటుకు సిద్ధం కా!" ❋

పప్పెట్ ఇంటర్వ్యూ

నిరాశపడకండి! మంచి రాజకీయాలున్నాయ్!

శాంతి శ్రీ

భూలోక విహారానికి వెళ్లిన భేతాళుడు ఎంతకీ రాకపోయేసరికి విక్రమార్కుడు ఆందోళనతో దిక్కులు చూడసాగాడు. ఇంతలో రొప్పుకుంటూ భేతాళుడు దిగాడు. "ఏం భేతాళా! విహారానికని వెళ్లి ఇంతసేపున్నావ్!! భారతదేశం బాగా నచ్చిందా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. "వామ్మో! బుద్ధి ఉన్నంత వరకు ఇక అటువైపు వెళ్లనుగాక వెళ్లను రాజా! వాళ్లని చూస్తుంటే నీలాంటి రాజుల అవసరం మరల ఎంతో ఉందనిపిస్తుంది. నువ్వు నన్నొదిలిపెట్టి మరోజన్మ ఎత్తి రాజకీయాల్లోకి వెళితే బాగుంటుంది మహారాజా!" మనసులో మాట బయటపెట్టాడు భేతాళుడు. "పొరపాటు పడుతున్నావ్ భేతాళా! రాజకీయాల్లో ఒక వైపునే నువ్వు చూశావ్. నాణేనికి రెండో వైపున్నట్లే రాజకీయాల్లో కూడా మంచి ఉంది. అలాంటి వాళ్లని ఒకసారి పలకరించి వద్దాం రా! నీతో కూడా నేనూ వస్తా." అంటూ విక్రమార్కుడు భేతాళుడ్ని భుజానవేసుకొని బయలుదేరాడు. అలా ఆకాశంలో విహరిస్తున్న వారిని హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్‌తో బిజీగా ఉండే ఆర్టీసీ క్రాస్‌రోడ్సులో ఓ భవనం మీద ఎగురుతున్న ఎర్రజెండా ఆకర్షించింది. "భేతాళా ఇది కమ్యూనిస్టుల కార్యాలయం. లోపలకెళ్లి ఏం జరుగుతుందో చూద్దాం." అంటూ ఇద్దరూ టీవీ విలేకరుల రూపంలోకి మారి లోపలకు ప్రవేశించారు. భేతాళుడి చేతికి కెమేరా వచ్చింది.

నమస్తే సార్! మేం ఈవెంట్ టీవీకి చెందిన వాళ్లం. మీతో ఇంటర్వ్యూ కోసం వచ్చాం అన్నాడు విక్రమార్కుడు. "ఎక్కడ ఏడీ నాయకుడు..." అంటూ గతంలో తాను చూసిన కొంతమంది రాజకీయ నాయకుల్ని ఊహించుకొని, వారి మాదిరి ఇక్కడెవరూ కనిపించడం లేదే అనుకుంటూ అలాంటి వేషధారణ కోసం వెతకసాగాడు భేతాళుడు. "ఏదీ ఖద్దరు చొక్కా? ఎక్కడ పట్టులాల్చీ? ఏదా ఠీవీ?" అంటూనే "ఔరా ఇక్కడ నాయకులు కూడా అందరిలాగానే ఉన్నారే" అనుకొని ఆశ్చర్యపోయాడు భేతాళుడు. ఇంతలో కాషాయపంచలు ధరించి మొఖాన పంగనామాలు పెట్టుకొని నలుగురు పురోహితులు ప్రవేశించారు. ఓహో కమ్యూనిస్టులు కూడా పంచాంగాన్ని బట్టి కార్యక్రమాలు పెట్టుకుంటారన్నమాట అనుకున్నాడు భేతాళుడు. "సార్. మా సమస్యలు ప్రభుత్వంతో మాట్లాడి ఎలాగైనా మీరే పరిష్కరించాలి" అంటూ ఒక పత్రం ఆయన చేతిలో పెట్టారు. అందరూ దేవుడి దర్శనం కోసం వారిద్గగరకు వెళతారు. వీళ్లేమిటి. కమ్యూనిస్టులను వెతుక్కుంటూ ఇక్కడకొచ్చారు. వీరిలో ఇంత మహత్యం ఉందా? అనుమానం వచ్చింది భేతాళుడికి. అయినా పైకేమీ అనకుండా గంభీరంగా కెమేరామన్ స్టైల్‌లో నిలబడ్డాడు. "రండి రూములోకి వెళ్లి మాట్లాడుకుందాం" అంటూ ఆహ్వానించారాయన. ఇంతలో ఒక అబ్బాయొచ్చి అందరికీ టీ అందించాడు. "ఈయన సిపియం రాష్ట్రకార్యదర్శి. బి.వి.రాఘవులు. సాదాసీదా నాయకుడు. కాని పాలకులకు ఆయనంటే దడ. నిక్కచ్చిగా ఉండే మనిషి. వీరితో ఈవెంట్ టీవీ కాసేపు..." అని వ్యాఖ్యానిస్తూ భేతాళుడి చేతిలో ఉన్న కెమేరా వైపు తిరిగి టివి ప్రేక్షకులకు పరిచయం చేశాడు విక్రమార్కుడు. వారి సంభాషణ ఇలా సాగింది:



విక్రమార్కుడు: అయ్యా! కేంద్రంలో పదవులిస్తామన్నా మీరు ప్రభుత్వంలో చేరలేదు. ఎందుకని?

రాఘవులు: మాకు పదవులు ముఖ్యం కాదు. పదవుల్లో ఉండి ప్రజలకేం చేయగలం అన్నదే ముఖ్యం. ప్రస్తుతం మాకున్న బలం ప్రజలకు మేలు చేయడానికి చాలదనుకున్నాం. అందుకే దూరంగా ఉన్నాం.

విక్రమార్క: అదేంటండీ. ఈ రోజుల్లో పదవులు రాక చాల మంది ఏడుస్తుంటే. మీరు వచ్చిన వాటినే కాలదన్నుకుంటున్నారెందుకు?

రాఘవులు: పదవులకోసమే అయితే మేం ఈ పార్టీలో చేరాల్సిన అవసరమే లేదు. ఏ అధికారపార్టీలో చేరినా ఈ పాటికి పెద్దపదవులే సంపాదించుకొని వుండేవాళ్లం. పదవులు మాకు అలంకారప్రాయం కాదు. ప్రజల చేతిలో అవి సాధనాలు.

భేతాళ: అధికారానికి రాకముందు అందరూ ఇలాగే చెపుతున్నారు. మీరు కూడా అలాంటి వాళ్లు కాదని నమ్మకమేంటి?

రాఘవులు: మేం అధికారంలో ఉన్న బెంగాల్, త్రిపురలలో ఏం చెపుతున్నామో దాన్నే చేసి చూపిస్తున్నాం. అదే మా ఆచరణకు కొలబద్ద.

విక్రమార్క: మీరు ఒకవైపు కేంద్రంలో కాంగ్రెసుకు మద్దతునిస్తూ మరోవైపు దానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు. ఇదేం రాజకీయం?

రాఘవులు: బిజేపీని అధికారంలోకి రాకుండా నిరోధించడానికే కాంగ్రెసుకు మద్దతునిస్తున్నాం. అదే కాంగ్రెసు ప్రజలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రతిఘటిస్తున్నాం. ప్రజలా? కాంగ్రెసా? అని తేల్చుకోవాల్సి వస్తే ప్రజల వైపే నిలబడతాం.

విక్రమార్క: ఎన్నికల కోసమే మీరు ఆందోళనలు చేస్తున్నారంటున్నారు:

రాఘవులు: ఎన్నికలు లేనప్పుడు కూడా ఎన్నో ఆందోళనలు చేశాం. అయినా ఎన్నికల కోసం చేసినా ప్రజలకు ఉపయోగపడితే మంచిదే కదా. అందుకు అభినందించాల్సింది పోయి విమర్శించడం దేనికి?

విక్రమార్క: ఇంతకాలం నుండి పోరాటాలు చేస్తున్నా మీరు అధికారంలోకి రావడం లేదు. ఎందుకని?

రాఘవులు: ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలన్నీ ఈ వ్యవస్థను కాపాడేవే. ఒకపార్టీ బలహీనపడితే మరోపార్టీ వస్తుంది. అదే కమ్యూనిస్టుపార్టీ ఈ వ్యవస్థను మార్చి కొత్తవ్యవస్థను నిర్మించాలనుకుంటున్నది. దానికి ప్రజల మద్దతుకావాలి. దానికి సమయం పడుతుంది. గత పదిహేను సంవత్సరాల్లో కమ్యూనిస్టు ఉద్యమానికి తగిలిన ఎదురుదెబ్బలతో పోల్చుకుంటే పార్టీ ఈ మాత్రం నిలబడటమే పెద్ద విజయం.

విక్రమార్క: జెండాలు పట్టుకొని మీ మీటింగులకు వస్తున్న జనం ఓట్ల దగ్గరకొచ్చేసరికి వేరేపార్టీలకు వేస్తున్నారు. కారణం?

రాఘవులు: ప్రజల్లో ఇంకా చైతన్యం పెంచాలి. ప్రజలకు విశ్వాసం కల్పించగలిగిన స్థాయిలో పార్టీని నిర్మించాలి. అదే ప్రస్తుతం మేం చేస్తున్న పని.

విక్రమార్క: మీరెంత చేస్తున్నా ప్రజలు మీ వెంట రావడం లేదు. మీపై నమ్మకం లేకనా?

రాఘవులు: మీరు పొరపడుతున్నారు. బ్రిటీషు వారిపై మనం విజయం సాధించడానికి వందేళ్లు పట్టింది.

విక్రమార్క: మీరనుకుంటున్న సోషలిజం ఇప్పుడు లేదుగా. ఇక మీరు దాన్నెలా సాధించగలరు?

రాఘవులు: తప్పకుండా సాధిస్తాం. రష్యాలో పోయినా చైనా, క్యూబాలలో ముందుకుపోతూనే ఉంది. ఇప్పుడు లాటిన్‌అమెరికా దేశాల్లో వామపక్షగాలులు వీస్తున్నాయి.

విక్రమార్క: కాని భారతదేశంలో సంగతేమిటి?

రాఘవులు: ఆ గాలి రేపు భారతదేశంలో కూడా వీస్తుంది. ఎందుకంటే నిన్న లాటిన్‌అమెరికాలో జరిగిన సంస్కరణలే నేడు మనదేశంలో అమలవుతున్నాయి. నేడు లాటిన్‌అమెరికాలో జరుగుతున్న పరిణామాలే రేపు భారతదేశంలో కూడా జరుగుతాయి. కావాలంటే చూడండి.

విక్రమార్క: మీ ఆత్మవిశ్వాసానికి అభినందించకుండా ఉండలేం. వస్తాం సార్. విజయోస్తు!

(చూశావా భేతాళా ఇప్పుడైనా నమ్ముతావా? అవినీతి పార్టీలు, వినాయకులే కాదు. ప్రజల కోసం పనిచేసే పార్టీలు, నాయకులు కూడా వున్నారని. సరే పోదాం పద. అంటూ భేతాళున్ని భుజానవేసుకొని ఖడ్గం చేతపట్టి ఆకాశం వైపు రివ్వున ఎగిరిపోయాడు విక్రమార్కుడు) ✻

తెంగ్లీష్

డా॥ జె.పి. వైద్య

చిటపట రేనింగో....
రేనింగు. !

అబ్బబ్బబ్బ ! ఏమి రేనింగండి బాబూ ? మనం 'ట్యాప్' ఆన్ చేసి ఫర్గెటింగ్ కం ఫర్గెబుల్లీ... అండ్ వాటర్ కమింగ్ ఫ్రమ్ బాత్ రూం టు డ్రాయింగ్ రూం లాగా అయి నట్టుంది కదండి. ఇప్పుడు 'దిగాడ్ ఇంద్రా...! దేర్...!క్స్మ ఇన్ ది స్కై ఫర్ గెట్టింగ్ ది ట్యాప్ ఇన్ ది స్కై.... ! వాడ్డాయూ సే ? .. పోనీ ఫోర్స్‌లీ ఊదింగ్ చేస్తే ఈ దరిద్రం క్లౌడ్లు అదర్ స్టేట్‌కు పోయి అక్కడ 'వర్కింగ్' చేసి చస్తాయి. కదా ! ఐ హ్యాపీ...! యూ హ్యాపీ...! ఆల్ హ్యాపీ...!!! హ్యాపీ హ్యాపీ ఎవ్రీ వన్... నో వన్ టు క్రై" అంటూ 'సోది' ప్రారంభమైంది....

మరీ ఆకాశానికి చిల్లులు పడ్డట్లు వర్షం...!

'పెవికాల్' పెట్టి మరీ అంటించినట్లు వద్దన్నచోట చెత్తా చెదారం పోగై ఉధృతంగా పారుతున్న నీటి ప్రవాహాన్ని ఆపేస్తున్నాయి.

పరాకుగా నిద్ర మత్తులో కాళ్ళు మంచంపై నుంచి క్రింద ఆనించే సరికి 'బుడుంగ్' మనో- 'డుబుక్' మనో నీళ్ళల్లోంచి'సంగీతం' వచ్చే సరికి కంగారు పడి కంటిలోని నిద్ర క్షణంలో మాయమై పోయేంత 'వర్షం'....

చూస్తూ చూస్తూ క్షణాల్లో వీధులూ, ఇండ్లూ జలమయం అయిపోయాయి.....

నగర జీవనం అతలా కుతలమై పోయింది....

హడావుడి పడ్తూ కళ్ళలోంచి నిద్రను వెళ్ళగొట్టి విలువైన వస్తువులను జనం ఎక్కడ జాగ్రత పరచాలీ అని తల బాదుకుంటున్నారు....

లీడర్ల పేరుతో వెలసిన లోతట్టు భాగాలన్నీ జలమయం... ఆ సదరు లీడరు పేరున్న 'కాలనీ బోర్డు' పీకలదాకా నీళ్ళొచ్చాయి....

ముక్కూ మొహం తెలియని వాళ్ళ చేతులో, చొక్కాలో, లుంగీలో జుట్టో- ఏది అందుబాటులో ఉంటే దాన్ని అందుకొని, ఎక్కడ జారిపోతాడో అని మరీ 'వీర పట్టు ' పట్టి జనం సురక్షిత ప్రాంతాలు వెతుక్కుంటున్నారు....

కాస్తంత సేవాభావం డేరింగ్ ఉన్న వాళ్ళు.... కంగారు పడొద్దు చెల్లెమ్మా...! ఈ తాడును గట్టిగా పట్టుకొని మెల్లగా ఇటు వైపు కొచ్చేయ్ అని ఆసరా' ఇస్తున్నారు.

అది చేతకాని వాళ్ళు మటుకుగీ పెట్టి అరచి లేని గొడవ సృష్టిస్తున్నారు.. భాషా, సాహిత్య, ఇహపర భేదభావం లేకుండా పై నుంచి ఇంకా 'బాదుతున్న' క్షణాల్లో, ఇంకో కొత్త బాధ ప్రారంభమైంది.....

"సారూ ! హెల్ప్....! హెల్ప్... ! నీ యవ్వ.... ! ఏం రేనై ? ఏం రేనూ ? నడుం డీప్ రేనండి... ! పేపర్స్‌గాన్....! రద్దీ సెల్లింగ్ వేస్ట్... ! ఆల్ పూపర్స్ అంటు కున్న్...! టోటల్లీ ఇన్ సెపెరెబుల్ లైక్ వైఫ్ అండ్ హజ్బెండ్ యుసీ... ! రియల్ లైఫ్ -వైఫ్ అండ్ హజ్బెండ్ డేలీ ఫైటింగ్...! బట్ సీ ది పేపర్స్...! డెలీ పేపర్స్ హౌ డియర్లీ అంటూ కన్న్...? పిపుల్ ఆల్సో లైక్ దట్ ఉండాలె...! ఆс! సార్... హెల్ప్...! నడుం వాటర్ కమింగ అప్... ! నౌ...! బాబోయ్... నెక్ వాటర్...! మౌ....మౌత్ వాటర్....!

ఎవరో ఎత్తుకొని మెల్లగా బ్యాలెన్స్ చేస్తూ- చెత్తా చెదారాన్నీ- మ్యాన్ హోళ్ళనూ తప్పిస్తూ ఏదో సురక్షితమైన ప్రాంతంలో చేరవేసారు ...

సదరు 'శాల్తీ' అక్కడున్న ముక్కు మొహం తెలియని వాళ్ళ గొడుగులో దూరి పోయాడు...

-ఒంటే-గుడారం' కథలా గొడుగును తనే ఆక్రమించి సదరు ఓనర్ను భోరున కురుస్తున్న వర్షంలో తోసేసాడు.

"వాట్ గవర్నెంట్ డూయింగ్ అండీ ! పూర్ పీపుల్స్ నో హోమ్స్...! పూర్ పీపుల్స్ నో కరెంట్...! పూర్ పీపుల్స్ నో రేషన్ కార్డ్సు...! పూర్ పీపుల్స్
ఫుల్ రేన్స్...! ఉతికింగ్...! ఉతికింగ్....! ఉతికింగ్...!
రిచ్ పీపుల్స్ ఇన్ ది షవర్స్ ఆఫ్ బాత్ రూం...! హాట్ హాట్...! అండ్ పూర్ పీపుల్స్ ? ఆс షవర్స్ ఫ్రం స్కై.. అండ్... మ్యాన్‌హోల్ కార్పెట్స్ ఆన్ గ్రౌండ్...? హారిబుల్...! పీపుల్స్ పీపుల్స్ ఎవ్రీ వేర్... నో వన్ టూ టెల్ గవర్నమెంట్...? కౌన్సిలర్ గాన్...! చేర్మన్ గాన్...! ఎమ్మెల్యే గాన్... ! మినిస్టర్స్ గాన్...! వేర్ గాన్...! ఇన్ హెలికాప్టర్స్ టు సీ వరదల్స్ ?
హుంс కమ్ హియర్...!
అండ్ సీ...యూ లీడర్స్ !
పూర్ పీపుల్స్, చాపలూ గాన్...!
పూర్ పీపుల్స్, ముంతలూ' గాన్...!
పూర్ పీపుల్స్, చిప్పలై గాన్...!
పూర్ పీపుల్స్, 'లైఫ్' గాన్...!
నో ఫుడ్...! నో డ్రింకింగ్ వాటర్...!
వాట్ టు ఈట్ ? ఈట్?... చెత్తా ? అండ్ డ్రింక్ వాట్ ? ఆс "

గొడుగులోంచి 'పూర్ పీపుల్స్' బాధను 'పూర్ పీపుల్స్‌కు అర్థం కాని భాషలో 'సోది'...!

అదృష్టవశాత్తు మ్యాన్ హోల్స్ మూసి పోయాయి.... కాని ప్రతి మ్యాన్ కూ, వుమన్‌కూ జీవితాంతం హోల్స్ పడేట్టున్న తడి- చిత్తడి లాంటి వద్దనుకునే బాధలు !ఎప్పటికీ మిగిలే ఉన్నాయి.

"ప్రజల కోసం ఆఖరు రక్తం బొట్టు ధార చేస్తాం... ! లోతట్టు ప్రాంతంలో వెంటనే తార్రోడ్లు వేసి, వీధులు బురద మయం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చేసాం...! సక్రమంగా చర్యలు... సహాయక చర్యలు అందించని వాళ్ళ మీద కఠిన చర్యలు తీసుకుంటాం" అని 'ఏలినవారు' సెలవిచ్చారు....

"వాట్ సహాయం ?" 'బోడి సహాయం'ను ఇంగ్లీషులో ఎలా పలకాలో అర్థం కాని సమయంలో ఓ (ట్రాన్సిస్టర్) నీళ్ళలో కొట్టుకొచ్చింది....!

నడుంలోతు నీళ్ళల్లో 'స్టాండింగ్ పూర్ పీపుల్స్'కు అలనాటి రిచ్ పాటను విన్పిస్తూ....

"చిటపట చినుకులూ పడుతూ ఉంటే...'!

పూర్‌పీపుల్స్ ప్రభుత్వం పంపిన 'తక్షణ సహాయ చర్య' -ట్రాన్సిస్టర్'నూ, పాటనూ గమనించి కాసేపు 'వర్షాన్ని మరచిపోయారు



ఓ ఊరి కథ

ఆంధ్రుల తొలి రాజధాని శ్రీకాకుళం

పైడిపాముల అశోక్ కుమార్

తెలుగువారి సంస్కృతి సంగీత, సాహిత్యాలకు, కళలకు ఈ గ్రామం నిలయంగా చెప్పవచ్చు. ప్రాచీన కాలంనుండి ఎంతో పేరున్న ఊరిది కృష్ణమ్మ పరవళ్లు, సెలయేటి పిల్లగాలులను ఆస్వాదిస్తోంది. శ్రీకాకుళం. శ్రీకాకుళం అనగానే జిల్లా శ్రీకాకుళం అనుకుంటే పొరపాటే. శ్రీకాకుళం అనే ఊరు కృష్ణాజిల్లా ఘంటసాల మండలం పరిధిలో ప్రస్తుతం మేజర్ పంచాయతీగా ఉంది. ఈ గ్రామం శాతవాహన రాజైన దీపకర్ణి కాలంలో ఆంధ్రుల తొలి రాజధానిగానూ కూడా ప్రసిద్ధికెక్కింది. ఈయన వంశంవారు నాలుగు వందల సంవత్సరాలు పరిపాలించినట్లు తెలుస్తోంది. తెలుగు వల్లభుడుగా పేరొందిన ఆంధ్రమహావిష్ణువును దేవస్థానం (శ్రీకాకుళేశ్వర స్వామి) కూడా ప్రాచుర్యం పొందింది. ఈ గ్రామాన్ని సుమతీ శశిబిందువు, అనంతదండ భూపాలుడు, చోళరాజులు, కవులు, పండితులు సందర్శించినట్లు శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానంలో శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. శ్రీకృష్ణ దేవరాయాలు ఈ గ్రామాన్ని సందర్శించి 1519 ఫిబ్రవరి 19న దేవాలయంలో ఆగ్నేయంగాఉన్న ఎత్తయిన పదహారు స్థంబాల రాతిమంటపంలో కూర్చుని 'ఆముక్త మాల్యద' (గోదాదేవి చరిత్ర) అను గ్రంధాన్ని రాశారు. ఈ సందర్భంగా ఆయన ఈ దేవాలయానికి 125 ఎకరాల భూమిని సమర్పించారు. అలాగే కవి సార్వభౌముడు శ్రీనాధుడు ఈ గ్రామంలోనే 'వీధి నాటకాన్ని రచించారు. నారాయణ తీర్ధులు 'శ్రీ కాకుళనగరి – శ్రీ భూమిసహితం' అంటూ 'తరంగాలు' అనే తన కావ్యంలో వర్ణించారు. ఆంధ్ర దేశాన సంగీత బీజాలు వెదజల్లిన గాయక సార్వభౌముడు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు కూడా శ్రీకాకుళంలో జన్మించినవారే. విజయనగర సామ్రాజ్య పతనం తరువాత శ్రీకాకుళ క్షేత్రం గోల్కొండ నవాబుల పాలనలో తదుపరి దేవరకోట ప్రభువులైన శ్రీమంతురాజా యార్లగడ్డ కోదండరామన్న (క్రీస్తుశకం 1746–1791) పాలనలో ఉంది. ప్రస్తుతం గ్రామంలోని శ్రీకాకుళేశ్వర దేవస్థానానికి యార్లగడ్డ రాజుల కుటుంబీకులే ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు. 'యార్లగడ్డ' వంశీయులు రాజులుగా ఉన్నకాలంలో ఈ గ్రామంలో ఏడు దేవదాసీల కుటుంబాలవారు ఉండేవారు. వీరిలో పూలరంగనాయకి కాళ్లకు గజ్జకట్టి మడిచీర (గోచి) కట్టుకుని నర్తిస్తూ దేవస్థానానికి వచ్చే రాజులకు కుంభహారతి పట్టేది. మైసూరుకు సమీపానగల తాంబ్రపర్ని అనే గ్రామంనుండి ఈ గ్రామానికి దాదాపు 1300 సంవత్సరాల క్రితం అర్చక కుటుంబంవారు వచ్చారు. ప్రస్తుతం వీరి కుటుంబానికి చెందిన అగ్నిహోత్రం వల్లభాచార్యులు ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్నారు. పురాతన చరిత్రగల ఈ గ్రామంలో 'కులవివక్ష పెద్ద ఎత్తున ఉన్నట్లు ఈ ప్రాంతంలోని వృద్ధ దళితులు పేర్కొంటున్నారు. హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, మూతికి ముంత, మొలతాడుకు తాటాకులుసైతం కట్టిన ఉదంతాలను వారు గుర్తుచేశారు. దళితులు ఎదురొస్తే గ్రామంలోని బ్రాహ్మణులు మడిస్నానాలు ఆచరించేవారట. కాలక్రమంలో దళితుల నిరసనలతో రూపుమాసి పోయింది. ఈ గ్రామంలో ప్రస్తుతం దళితులు, బలహీనవర్గాల ప్రజలు అధికశాతంగా వున్నారు. వీరు ముఖ్యంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ వర్గాల్లోని యువత విద్యావంతులుగామారి ఉద్యోగాలరీత్యా గ్రామాంతరం వెళ్లినవారున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం 7,512 మంది జనాభా 3,562 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో ప్రతి ఆది, గురువారాల్లో శ్రీకాకుళేశ్వర దేవస్థానం సమీపాన కూరగాయల సంతలు జరుగుతాయి. గ్రామానికి శీలంవారిపాలెం, సూరపనేనివారిపాలెం, వీరమాచనేని వారిపాలెం అనే శివారు గ్రామాలున్నాయి.

పురాతన చరిత్ర కలిగిన శ్రీకాకుళం అభివృద్ధికి ఇంకనూ ఆమడ దూరంలోనే ఉంది. గ్రామపంచాయితీ నిధులతో ప్రధాన రహదారులు సిమెంట్ రోడ్లుగా మారాయి. అయితే ఎస్సి, బిసి కాలనీల్లో రబ్బీష్, మట్టి రోడ్లే ఉండడంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బంది పడాల్సివస్తోంది. ఈ గ్రామాన్ని ఆనుకొని కృష్ణానది ఆవల గాజుల్లంక (గుంటూరు జిల్లా) గ్రామం ఉంది. ఈ రెండు గ్రామాలమధ్య కృష్ణానదిపై కాజ్‌వే నిర్మించాలనేది ఈ ప్రాంతవాసుల చిరకాలవాంఛ. కాజ్‌వే నిర్మాణం చేపట్టి తీరుతామని గత 'దేశం' ప్రభుత్వం పలు సందర్భాల్లో హామీలు కురిపించి, మొండిచేయి చూపించింది. దీంతో గ్రామస్థులే కృష్ణానది పాయలో సిమెంటు తూములతో ప్రజావారధి నిర్మించారు. ఈ ప్రజావారధిపై ప్రస్తుతం ఆర్టీసి బస్సులతోపాటు పలుప్రయివేటు వాహనాలూ పయనిస్తున్నాయి. ఈ ప్రజావారధి వల్ల కోల్‌కతా – నెల్లూరు మధ్య దాదాపు 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

శ్రీకాకుళం అనే ఊరు కృష్ణాజిల్లా ఘంటసాల మండలం పరిధిలో ఉంది. ఈ గ్రామం శాతవాహన రాజైన దీపకర్ణి కాలంలో ఆంధ్రుల తొలి రాజధానిగానూ కూడా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణ దేవరాయులు ఈ గ్రామాన్ని సందర్శించి 1519 ఫిబ్రవరి 19న దేవాలయంలో ఆగ్నేయంగాఉన్న ఎత్తయిన పదహారు స్థంబాల రాతిమంటపంలో కూర్చుని 'ఆముక్త మాల్యద' (గోదాదేవి చరిత్ర) రాశారు.



అవీ... ఇవీ

రికార్డులు బద్దలు కొట్టిన 'హారీపోటర్'

ఆబాల గోపాలాన్ని ప్రపంచ వ్యాపితంగా అమితంగా ఆకర్షించిన హారీ పోటర్ కథల పుస్తకం సరికొత్త రికార్డును నెలకొల్పింది. పుస్తక చరిత్రలో హారీ పోటర్ సీరీస్‌లో 2003 జూన్ 21న 'ఆర్డర్ ఆఫ్‌ది ఫోనిక్స్' అనే పుస్తకం ఒక్క రోజులోనే 50లక్షల కాపీలు అమ్ముడుపోయి రికార్డు నెలకొల్పింది. మొదటి ముద్రణలో మొత్తం 68లక్షలు అచ్చు వేశారు. అయితే ఆరవదైన తాజా పుస్తకం హారీ పోటర్ అండ్ హాఫ్ బ్లడ్ ప్రిన్స్ గడువుకు నాలుగు



రోజుల ముందే 30లక్షలకు పైగా వినియోగదారులు తమ కాపీలను రిజర్వు చేసుకున్నారు. ఇదొక రికార్డు. అందువలన తొలి ముద్రణలో 108 లక్షలు అమ్ముడు పోతాయని ముద్రాపకులు అంచనా వేశారు. తొలి పుస్తకం సందర్భంగా జరిగిన అవాంఛనీయ ఉదంతాలను గమనంలో ఉంచుకొని ముద్రాపకులు పుస్తకాలను అందజేసేందుకు భద్రతా ఏర్పాట్లు చేశారు. అమెరికాలో శనివారం జూలై16 మధ్యాహ్నం 12.01 గంటలకు ముందు ఈ పుస్తకం బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ మేరకు తపాలా శాఖకూ ఆదేశాలు అందాయి. కెనడాలోని బ్రిటీష్ కొలంబియాలో ఈ నిబంధనలను ఉల్లంఘించి 15కాపీలు అమ్మిన విక్రేత కోర్టుకు వెళ్లి పుస్తకంలోని అంశాలను ఎవరూ వెల్లడించకూడదని ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చారు. కొన్నవారు తిరిగి ఇస్తే రచయిత సంతకాలతో కూడిన పుస్తకాలను తిరిగి ఇస్తామని వాగ్దానం చేశారు.



హైకులు

పండిన ఆకు
రాలిపోయిన
ఆలోచన

పొద్దుకు
ఎదురుసాగింది
భయం నీడ

ఆత్మకు
దర్పణం
ముఖం

ఊసులు చెప్పే
గాలిమర
ఊపిరి
మరణం
దుప్పటి కప్పిన
జీవం



- పి.ఎస్. రవికాంత్

"స్నేహ"

ఆదివారం అనుబంధం

గత మూడు వారాల నుంచి "స్నేహ"గా మీ ముందుకు వస్తున్న మన ప్రజాశక్తి ఆదివారం అనుబంధంపై మీ అభిప్రాయాలు తెలియజేయండి.

అనేక కొత్త శీర్షికలతో వినూత్న రచనలు వస్తున్నాయి. ఒక పేజీ "కథ" మీరు విన్నదో, కన్నదో, "ఓ ఊరి కథ"ను మీ కాలేజీ కబుర్లను, "క్యాంపస్‌చాట్‌గా", మీరు రాసిన జోకులు కార్టూన్‌లు పంపండి "స్నేహ"లో రచయితలవ్వండి.

ఎడిటర్, స్నేహ, ప్రజాశక్తి (దినపత్రిక),
స్టేట్ నెం. 1 అశోక్‌నగర్,
హైదరాబాద్ - 50020

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

సృష్టిపై వాగ్వివాదాలు

అమెరికాలోని ఒహియో స్టేట్ యూనివర్సిటీ ఇటీవల ఒక కొత్త వివాదానికి కేంద్రబిందువైంది. జీవజాల సృష్టికి సంబంధించి ఛార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన 'పరిణామ వాదం'(ఇవల్యూషన్), అంతకు ముందునుండి ప్రజలు నమ్ముతూ వస్తున్న బైబిల్‌లోని 'సృష్టి వాదం' (జెనిసిస్)... ఈ రెంటిని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చెబుతుండడం వల్ల వారి నమ్మకాలపై ఎటువంటి ప్రభావం వేస్తుందో విశ్లేషిస్తూ బ్రూయన్ లియోనార్డ్ అనే వ్యక్తి పరిశోధనా పత్రం తయారు చేస్తున్నాడు. ఈయన పరిశోధనకు సియాటెల్‌లోని డిస్కవరీ ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థకు చెందిన శాస్త్ర-సాంస్కృతిక విభాగం మద్దతిస్తోంది. ఈ సంస్థ బైబిల్‌లో చెప్పిన సృష్టివాదాన్ని సమర్థించే సంస్థ. బ్రూయన్ పరిశోధన కూడా జీవసృష్టి వాదానికి అనుకూలంగా సాగుతోంది గనుక ఆయనకు మద్దతుగా ఈ సంస్థ రంగంలోకి దిగింది. అయితే ఓహియో విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు పరిణామవాద ప్రొఫెసర్లు బ్రూయన్ దర్యాప్తుపై తీవ్రంగా అభ్యంతరాలు తెలపడంతో పరిశోధనకు బ్రేకుపడి, వివాదానికి తెర లేచింది.

ఓహియో యూనివర్శిటీనే కాదు ప్రస్తుతం అమెరికాలోని విద్యాలయాల్లో పరిణామవాదానికి, సృష్టివాదానికీ మధ్య పోరాటం మళ్లీ ప్రారంభమైంది. మన దేశంలో పాఠ్యపుస్తకాల కాషాయీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం మాదిరే ప్రస్తుతం అమెరికాపాఠశాలల్లో సృష్టివాదానికీ-పరిణామవాదానికీ మధ్యపోటీ సాగుతోంది. ఇటీవలి కాలంలో అమెరికా సమాజంలో పెరిగిపోతున్న క్రైస్తవ ఛాందసవాదానికి ఈ పరిణామవాద-సృష్టివాద వివాదం అద్దం పడుతోంది. క్రైస్తవ ఛాందసవాదులు డార్విన్ పరిణామ వాదంపై దాడి చేయడమే కాదు పాఠశాలల్లో పిల్లలకు పరిణామవాదాన్ని బోధించరాదని డిమాండ్ చేస్తున్నారు. పాఠ్యాంశాలను తిరగరాయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో పరిణామవాదం పాఠ్యపుస్తకాల్లో చేరకుండా అడ్డుకున్నారు కూడా. పరిణామ వాదాన్ని వ్యతిరేకించే వారు 'ఇంటలిజెంట్ డిజైన్ (తెలివైన సృష్టి) మూవ్‌మెంట్' కింద సమీకృతమైనారు. ప్రతిగా డార్విన్ సిద్ధాం తాన్ని ప్రచారం చేసేవారుకూడా సమీకరిం చబడు తున్నారు. వారు కూడా అనేకపేర్లతో కార్యక లాపాలు నిర్వహిస్తు న్నారు. 'మెస్సేజ్ గ్రూప్' అనే పేరుతో ఇటీవల డార్వినిస్టులంతా ఒక సంస్థను ఏర్పాటు చేశారని వాషింగ్టన్ పోస్టు పత్రిక ఇటీవల రాసింది. ఈ సంస్థలో 'వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారు' అధికంగా ఉన్నారని పత్రిక రాసింది. దీన్ని బట్టీ, ఇంకా అమెరికాలో నేడు జరుగుతున్న అనేక పరిణామాలను బట్టీ ఒక విషయం అర్థమవుతోంది. సైన్సు సెన్స్ విషయంలో అమెరికా సమాజం రెండుగా - మతఛాందసవాదులు, పురోగామి వాదులుగా చీలిపోయింది. ఒక్క అమెరికానే కాదు, భారత దేశంతో సహా ప్రపంచ దేశాలన్నింటా ఈ పరిణామం మనకు స్పష్టంగా కనిపిస్తోంది. ముస్లిం దేశాల్లో ఇస్లాం ఛాందసవాదం సైన్సును ఖురాన్ సూక్తులకు లోబడి బ్రతకమని చెబుతోంది. భారత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ఛాందసవాదులు హిందూమత గ్రంథాలకు ఇంకా స్పష్టంగా చెప్పాలంటే వేదాలకు లోబడి సైన్సు బతకాలని చెబుతున్నారు. శ్రీలంకలో బౌద్ధమత ఛాందసవాదం, యూరప్ అమెరికాల్లో క్రైస్తవఛాందసవాదం.....ఇలా దాదాపు అన్ని మతాల్లోనూ ఛాందవాదం పెరిగి సమాజాన్ని వెనక్కు నడిపించడానికి ప్రయత్నిస్తున్నాయి.



మతవాదులు డార్విన్‌ను హేళన చేస్తూ గీయించిన చిత్రం

నిజానికి 1859లో ఛార్లెస్ డార్విన్ తన ప్రఖ్యాత 'జాతుల పుట్టుక' గ్రంథాన్ని వెలువరిం చినప్పటినుండి పరిణా మవాదానికి, సృష్టివాదానికి ఘర్షణ జరుగుతూనే ఉంది. అంతకు ముందు అనేక వేల సంవత్సరాలుగా మానవులు నమ్ముతూ వచ్చిన సృష్టి వాదాన్ని డార్విన్ సిద్ధాంతం కూకటి వేళ్లతో పెకిలించేసింది. సృష్టివాదం ఏ ఒక్క మతానికో పరిమితమైంది కాదు. అన్ని మతాలూ ఈ జీవజాలాన్ని భగవంతుడు సృష్టించాడని చెబుతాయి. అన్ని మతాల్లోనూ జలప్రళయం, అనంతర సృష్టి అనే కథ ఉన్నది. 6000 ఏళ్లనాటి సుమేరియన్ నాగరికతలో ఉన్న జలప్రళయం కథే, ప్రాచీన ఈజిప్టు మత గ్రంథంలో ఉంది. అదే కథ బైబిల్‌లో సృష్టి వాదం రూపంలో కనిపిస్తుంది. 'ప్రకృతి వరణం' (నేచురల్ సెలక్షన్) ద్వారా జీవులు ఒక జాతి నుండి మరో జాతి, నిమ్నజాతి నుండి ఉచ్ఛజాతి అభివృద్ధి చెందుతాయని డార్విన్ చెప్పాడు. మొత్తం ఈ సృష్టినంతటినీ భగవంతుడు ఆరు రోజుల్లో చేసి ఏడో రోజు విశ్రాంతి తీసుకున్నాడని చెప్పిన బైబిల్ వాదనను ఆ విధంగా డార్విన్ సిద్ధాంతం సవాలు చేసింది. అయితే డార్విన్ క్రైస్తవ భక్తుడవడం వల్లనైతే నేమి, లేక అప్పటి మతవాదులకు భయపడైతేనేమి తన తొలి గ్రంథంలో మానవుని సృష్టి గురించి ప్రస్తావన కూడా చేయలేదు. కాని జీవులసృష్టి విషయంలోనే బైబిల్‌ను ఆయన పరిశోధన సవాలు చేసింది గనుక అటు మతవాదులు, ఇటు శాస్త్రవేత్తలుకూడా మానవుని సృష్టి సంగతేమిటని ప్రశ్నించడం ప్రారంభించారు. దీనికి సమాధానాన్ని డార్విన్ 1871లో ప్రచురించిన 'మానవుని ఆవిర్భావం' (ది డిసెంట్ ఆఫ్ మాన్) అనే గ్రంథంలో చెప్పాడు. మానవుడు ఈ భూమిమీద తనకన్నా ముందు నివసించిన నరవానరాలనుండి ఒక క్రమపరిణామంలో ఆవిర్భవించాడని తేల్చివేశాడు. డార్విన్ సిద్ధాంతం ఎంత విప్లవాత్మకమైనదంటే అది వేల సంవత్సరాల మానవుల నమ్మకాలను తునాతునకలు చేసేంత విప్లవాత్మకమైనది. కాని ప్రపంచం, చివరికి శాస్త్ర ప్రపంచం కూడా డార్విన్ సిద్ధాంతాన్ని అంతతేలికగా నమ్మలేదు. కారణం డార్విన్ తన సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టే నాటికి దాన్ని సమర్థించే అనేక విజ్ఞాన శాఖలు ఇంకా అభివృద్ధి కాలేదు. అందువల్ల సృష్టివాదులు పరిణామ సిద్ధాంతాన్ని ఇరుకున పెట్టే అనేక వాదనలతో దాడి చేసేవారు. అయితే తరువాతి కాలంలో అభివృద్ధి చెందిన విజ్ఞాన శాస్త్రం డార్విన్ సిద్ధాంతం నిజమని రుజువు చేసింది. అయినా అమెరికాలోనూ, యూరప్‌లోనూ సామాజిక సంక్షోభం వచ్చినప్పుడల్లా డార్విన్ సిద్ధాంతంపై పదేపదే దాడులు జరుగుతూనే ఉన్నాయి. సోషల్ కన్సర్వేటివ్ శక్తులు ఈ సిద్ధాంతాన్ని పాఠశాలల్లో బోధించకుండా అడ్డుపడుతూనే ఉన్నారు. సామాజిక సంక్షోభం తలెత్తినప్పుడల్లా ప్రజల్లో ఛాందసవాదాన్ని పెంచే శక్తులు సృష్టివాదాన్ని ముందుకు తెచ్చి పాఠశాలల్లో పరిణామవాద బోధనను నిషేధిస్తూనే వున్నారు. 75 ఏళ్ల క్రితం ప్రపంచ వ్యాపిత సంక్షోభ కాలంలో అమెరికాలో డార్వినిజం మీద ఇటువంటి దాడే జరిగింది. ఇప్పుడు మళ్లీ అక్కడ అటువంటి పరిస్థితులే ఏర్పడుతున్నాయని సర్వేలు చెబుతున్నాయి. దేవుడు గత పదివేల ఏళ్ల లోపలే మానవుని ఇప్పుడున్న రూపంలోనే సృష్టించాడని నమ్మే వారి సంఖ్య అమెరికలో క్రమంగా పెరుగుతోంది. 1993, 99లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో బైబిల్ ప్రకారం సృష్టి జరిగిందని నమ్మేవారి సంఖ్య 43 శాతం నుండి 47 శాతానికి పెరిగిందని తేలింది. ఫాక్స్ న్యూస్ సంస్థ నిర్వహించిన ఒక సర్వేలో 15 శాతం మంది డార్విన్ సిద్ధాంతానికి ఆమోదముద్ర వేయగా 50 శాతం మంది బైబిల్ చెప్పిన సృష్టి వాదాన్ని నమ్ముతున్నట్లు చెప్పారు. ప్రజల్లో ఈ భావాన్ని ఆసరా చేసుకుని మితవాద శక్తులు పాఠశాలల బోర్డుల్లోకి దూరిపోయి అక్కడ పరిణామవాద పాఠాలు చెప్పకుండా అడ్డుకుంటున్నారు. ఒక్కో ప్రభుత్వ పాఠశాల క్రమంగా మితవాదుల చేతుల్లోకి జారుకుంటోందట.

అమెరికాలో మితవాదం పెరిగితే ప్రపంచానికేమిటి అనుకునే రోజులుకావివి. నాటి నాజీ జర్మనీ తెచ్చిన ప్రపంచ యుద్ధం, నేటి అమెరికా తెచ్చిన ఇరాక్, ఆఫ్ఘన్ యుద్ధాలు మన ముందున్న పెద్ద అనుభవాలు. *

కొత్త పుస్తకాలు



'బతుకాట' (నవల)
రచన : డా॥ వి. ఆర్. రాసాని,
పేజీలు:152,
వెల రూ 60/-
ప్రతులకు : ఎస్వీ కృష్ణా, 203,
కంచి రెడిడెన్సీ, 11-19, పి అండ్ టి
కాలనీ, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్ - 60

నాటకరంగ పూర్వాపరాలు
'బతుకాట'

స్వాతంత్ర్య సంగ్రామానికి పూర్వం తెలుగు నాటకరంగ వికాసక్రమాన్ని, దాని ఉనికికి, పరిరక్షణకు పూనుకున్న 'గురువుల' పట్టుదలను కళ్లకు కట్టినట్లు చిత్రించిన మంచి నవల 'బతుకాట'. చిత్తూరు జిల్లా మాండలికంలో సాగిన ఈ నవలకు తానా వారి బహుమతి లభించింది. దాంతో ఈ నవల వెలుగులోకొచ్చింది.

తరతరాలనుండి నాటక ప్రవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న కళాకారుల జీవితాల్లో ఎన్ని కష్టనష్టాలు చోటుచేసుకుంటాయో ఈ నవల అత్యద్భుతంగా తీర్చిదిద్దింది. ఆది గురువు అణ్ణావు వటేరావు నుండి సిద్దోజీ, నాగోజీల వరకు నాటక సమాజం తరతరాలుగా చెలామణి అవుతూ వచ్చింది. ఈ రంగం ఒకప్పుడు అత్యంత ప్రేక్షకాదరణతో సుసంపన్నంగా వర్థిల్లింది. చివరి అంకంలో ఈ రంగం ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా ఈ నవల వివరిస్తుంది. నాటక కళా పరిరక్షణకు, ముందు తరాలకు వారసత్వంగా తమ అనుభవాలందించేందుకు 'గురువులు' పడే తపన కళాహృదయాలను కలచి వేస్తుంది. దీని ముగింపు ఈ కాలపు పరిస్థితులనద్దం పట్టే విధంగా ఉంది. చితి మీద చేరుతున్న నాటకరంగ పరిస్థితులను ఈ నవల ప్రతిబింబింపజేస్తోంది. ఇప్పటికైనా కళాహృదయులు కళ్లు తెరవాలని సందేశాన్నిస్తోంది.

చలపాక ప్రకాష్

స్వీకారం

సమాజ పరిణామంలో స్త్రీ

రచన : డి.బి.ఎస్.ఆర్.సి.హెచ్ మూర్తి
పేజీలు:142, వెల రూ 40/-
ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌజ్1-1-187/1/2,
చిక్కడపల్లి,హైదరాబాద్ 20

దాంపత్యంలో, సమాజంలో, చదువు సంధ్యల్లో స్త్రీ సమానత్వం అమలుకు వస్తేగాని నేడున్న ఒంటెత్తు పోకడపోయి సమాజ సమగ్రాభివృద్ధికి, నూతన సంస్కృతికి మార్గం సుగమం కాదు. నివురు గప్పి, అణగారి వున్న మహిళా శక్తి నూరుపువ్వులవలె వికసించాలి.

ఆ అవసరాన్ని గుర్తింపుకు తెచ్చేందుకు మూర్తిగారు కష్టపడి పరిశోధించి రచించిన "సామాజిక పరిణామంలో స్త్రీ" అన్న పుస్తకం ఎంతైనా ప్రయోజనకారిగా వున్నది.

కథల ప్రవాహం

టీచర్లంతా క్రూర జంతువుల్లా విద్యార్థుల మీద విరుచుకుపడతారని అందువల్లే పిల్లలు స్కూలుకెళ్లాలంటే హడలి చస్తారని, అందుకే సెలవొస్తే పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపే "సెలవొచ్చిందహో" కథ అనూహ్యంగా ఉంది. చెరువులను వేలం వేస్తే దాని మీద ఆధారపడ్డవాళ్ళు బికారులైనారని తెలిపే "పబేటు వల" కథ పూర్తి తెలంగాణా మాండలికంలో కొనసాగుతుంది. ఊర్లో బతకలేక పట్నమెళ్లి, అక్కడి పరిస్థితులకు అలవాటుపడలేక తిరిగొచ్చిన వ్యక్తి పలాయనవాదాన్ని అనుబంధాలు – ఆత్మీయతల ముసుగులో ఆదర్శీకరించిన కథ "మనాది". మెట్రిక్‌లో ఫస్ట్‌క్లాస్ వస్తే ప్రవేట్ కాలేజీ వాళ్లు చదివించి, సైంటిస్టును చేసి, ఆమె పరిశోధనలను స్వంతం చేసుకుంటారు. తాను తయారు చేసిన అబార్షన్ మాత్రలు అందరికి అందుబాటులో రావాలంటే సమసమాజం రావాలని గుర్తించడమే "అసలు దారి" కథ. పోలీసుల కన్నుగప్పి ముగ్గురు స్థూపావిష్కరణ చేసే, అన్నలకు తగ్గ చెల్లి కథ "ముగ్గు". పదవుల కోసం , అధికారం కోసం రాజకీయ పార్టీలు చేసే కుతంత్రాలు – అవకాశ వాదాలు "ఇదో పార్టీ" తెలియజేసే తన కోసం సర్వస్వం ధారపోసి అమరుడైన జీతగాడు, తన ఆశల్ను కల్లలు చేసిన కొడుకు కంటే ఉన్నతుడిగా గుర్తించిన ఒక తండ్రి కథ "కొడుకు".



"ప్రవాహం" కథలు విప్లవ రచయితల సంఘం ఆంధ్రప్రదేశ్
వెల 25, పేజీలు 70
అన్ని పుస్తక కేంద్రాలలో లభించును.

వస్తుపరంగా ఈ కథలన్నీ బాగానే ఉన్నాయి. వస్తువును కథగా మలచడంలో కథకులు విఫలమయ్యారనే చెప్పాలి. అతి నాటకీయత కథలన్నింటిలో కనిపించే ముఖ్య లక్షణం. చెప్పాలనుకున్న విషయం మరుగునపడిపోయి, అప్రధాన విషయాలను విపులీకరిస్తూ కొనసాగిన కథల పట్ల మరింత శ్రద్ధ తీసుకుంటే బాగుండేది. శిల్ప ప్రాధాన్యతను గుర్తించక పోవడం వల్ల ఈ కథలన్నీ నిస్సారంగా తయారై పాఠకులకు విసుగు కలిగిస్తాయి. ప్రతి కథలో ముగింపును పోరుబాటకు చేర్చడం సహజంగా పకడ్బందీగా ఉంటేనే కదా ఆ కథలు రక్తి కట్టేది. సమగ్ర అధ్యయనం, అవగాహన ఉంటే ఈ కథలింకా రక్తికట్టేవి.

కె.పి. అశోక్ కుమార్

విరిజల్లు



పల్లం మాధవిలత
వెల 25/-
పేజీలు : 37
ఇంటి నెం. 11-29-144,
ఎస్.బి.హెచ్ కాలనీ 2

వేయి మార్లు విఫలమైనా...

పగడపాల కట్టా తిరుమల
వెల 25/-
పేజీలు : 37
ఇంటి నెం. 8-2-601/జి/76,
రోడ్ నెం. 10,
గౌరీశంకర్ కాలనీ, బంజారా హిల్స్,
హైదారాబాద్-34

సాదా లడ్డు

కావలసిన వస్తువులు

పుట్నాల పప్పు	:	పావు కిలో
పంచదార	:	పావు కిలో
పాలు	:	ఒక కప్పు
ఏలకులు	:	ఐదు
జీడిపప్పు	:	50 గ్రాములు

తయారు చేసే విధానం

పుట్నాల పప్పులో పొట్టు లేకుండా శుభ్రం చేయాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. కొంచెం నెయ్యి వేసి జీడిపప్పు వేయించుకోవాలి. తరువాత ఒక గిన్నెలో పంచదార, పాలు పోసి తీగపాకం వచ్చే వరకూ ఉంచాలి. అందులో ఈ పిండిని పోసి ఉండలు కట్టకుండా తిప్పి వెంటనే దించేయాలి. ఏలకులను మెత్తగా పొడి చేసి ఇందులో వేసి కలపాలి. ఈ మిశ్రమం పావు గంటలో ఆరిపోతుంది. తరువాత వీటిని లడ్లు కట్టుకోవాలి. ఒక్కో లడ్డుకు ఒక్కో జీడిపప్పు అంటిస్తే సరిపోతుంది. ఈ లడ్లను జీడిపప్పు లేకుండా కూడా చేసుకోవచ్చు.

పాటోళీ

కావలసిన వస్తువులు

పెసరపప్పు	:	పావు కిలో
పచ్చిమిర్చి	:	పది కాయలు
ఎండు మిర్చి	:	పది
అల్లం	:	చిన్న ముక్క
నూనె	:	వంద గ్రాములు
ఉప్పు	:	తగినంత
కరివేపాకు	:	రెండు రెమ్మలు
జీలకర్ర	:	అర స్పూను
ఆవాలు	:	అర స్పూను
శనగపప్పు	:	అర స్పూను
మినపప్పు	:	అర స్పూను
ఉల్లిపాయలు	:	ఐదు
కొత్తిమీర	:	చిన్న కట్ట

తయారు చేసే విధానం

పెసరపప్పు పది నిముషాలు నానబెట్టాలి. పచ్చిమిర్చి, ఎండు మిర్చి, పెసరపప్పు, ఉప్పు మిక్సీలో వేసి గట్టిగా, బరకగా రుబ్బుకోవాలి. బాండీలో నూనెవేసి కాగిన తరువాత శనగపప్పు, మినపప్పు, జీలకర్ర, ఆవాలు వేసి వేగిన తరువాత ఉల్లిపాయ ముక్కలు వేయాలి. వెంటనే పెసరపప్పు మిశ్రమాన్ని కూడా వేసి సన్న సెగ మీద వేయించాలి. ఇది బాగా పొడిపొడిగా వచ్చేలా వేయించాలి. తరువాత కొత్తిమీర సన్నగా తరిగి పైన చల్లాలి. ఇది అన్నంలోకి, చపాతీలోకి బాగుంటుంది. పచ్చి శనగపప్పు, కందిపప్పుతో కూడా ఇలా చేసుకోవచ్చు.

– ఎ. సీతామహాలక్ష్మి, హైదరాబాద్

కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్టేట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.



పేరు : అంధోల్ నిహారిక
వయసు : 11 సం॥
చదువు : 5వ తరగతి
హాబీలు : బొమ్మలేయడం, పాటలు పాడడం, ప్రజాశక్తి, దీపిక చదవడం
స్కూలు : విష్ణు పబ్లిక్ స్కూల్
చిరునామా : అంధోల్ నిహారిక, డాటరాఫ్ రాములు (టీచర్), కాసాల (గ్రా), ఇస్మాయిల్ ఖాన్‌పేట (పోస్టు), హత్నూర (మం), మెదక్.

పేరు : ఎ.ఉదయ్
వయసు : 9 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : క్రికెట్, వీడియో గేమ్ ఆడడం,
స్కూలు : విష్ణు పబ్లిక్ స్కూల్
చిరునామా : ఎ.ఉదయ్, సన్నాఫ్ యాదగిరి, (కానిస్టేబుల్), నర్సాపూర్ (గ్రా-మం), మెదక్-502313.

పేరు : అంధోల్ వంశీ
వయసు : 7 సం॥
చదువు : 2వ తరగతి
హాబీలు : అల్లరి చేయడం, టీవీ చూడడం, కలంస్నేహం చేయడం
చిరునామా :
అంధోల్ వంశీ, సన్నాఫ్ యాదగిరి, నర్సాపూర్ (గ్రా - మం), మెదక్.

పేరు : రాళ్లబండి సౌందర్య
వయసు : 12 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి పేపర్ చదవడం, కలం స్నేహం, టీవీ చూడడం, క్యారమ్స్, చెస్ ఆడడం
స్కూలు : విశ్వశాంతి హైస్కూల్
లక్ష్యం : డాక్టరు కావడం
చిరునామా : రాళ్లబండి సౌందర్య, డాటరాఫ్ రాజన్న, డి-61, శ్రీరాంపూర్ కాలనీ, శ్రీరాంపూర్, ఆదిలాబాద్-504303.

పేరు : కె.అఖిల
వయసు : 11 సం॥
చదువు : 7వ తరగతి
హాబీలు : బొమ్మలేయడం, ప్రజాశక్తి పేపరు, పుస్తకాలు చదవడం
స్కూల్ : వెంకటేశ్వర హైస్కూల్
చిరునామా : కె.అఖిల, డాటరాఫ్ శ్రీనివాసులుగౌడ్, ఇంటి నెం.1-3-36/ఎఫ్/1, రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్.

పేరు : వి.చుక్కల్‌రెడ్డి
వయసు : 15 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి పేపరు చదవడం, పాటలు పాడడం
స్కూలు : వీవుల్స్ హైస్కూల్, హిమాయత్‌నగర్.
చిరునామా : వి.చుక్కల్‌రెడ్డి, స్ట్రీట్ నెంబర్ : 4, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

పేరు : మేరుగు హరీష్‌రెడ్డి
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, పుస్తకాలు, ప్రజాశక్తి పేపర్ చదవడం, టీవీ చూడడం
లక్ష్యం : కలెక్టర్ కావడం
చిరునామా : మేరుగు హరీష్‌రెడ్డి, సన్నాఫ్ తిరుపతిరెడ్డి, కుమ్మరిపేట వీధి, బారువ, శ్రీకాకుళం-523263.